


# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 224 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 22 డిసెంబర్ 2025 | వెల : 4/-


## ఆర్ఎస్ఎస్‌కు ఎటువంటి రాజకీయ ఉద్దేశం లేదు



- ఆర్ఎస్ఎస్ సంస్థ చీఫ్ మోహన్ భగవత్
- ప్రస్తుతం కాషాయపార్టీ హవా దేశవ్యాప్తంగా నడుస్తోంది.
- సంఘ్ గమ్యాలను బీజేపీ దృష్టికోణంతో చూస్తున్నారు
- "చాలా మంది బీజేపీ దృష్టితో సంఘ్‌ని చూస్తారు. ఇది చాలా తప్పు
- కేవలం హిందూ సమాజం రక్షణ అభివృద్ధి కోసమే ఆర్ఎస్ఎస్ పనిచేస్తుంది".

## వీజీ జీ రామ్‌జీ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం.. కనుమరుగైన గాంధీ పేరు..!



- నరేంద్ర మోడీ సర్కార్ సంకల్పించిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్(గ్రామిన్) బిల్లుపై ముర్ము సంతకం
- దాదాపు ఇరవై ఏళ్లుగా కరువు పనిగా కొనసాగుతున్న ఎంజీనరేగా చట్టం కనుమరుగవ్వనుంది
- మోడీ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొత్త పేరుతో కొనసాగించనుంది



## సౌతాఫ్రికాలో కాల్పుల కలకలం.. 9 మంది మృతి

- జోహెన్నెస్ బర్గ్ లోని ఓ బార్ ముందు దుండగుడి ఫైరింగ్
- నడి రోడ్డుపై నిలుచుని విచక్షణారహితంగా కాల్పులు
- పది మందికి పైగా బుల్లెట్ గాయాలు.. ఈ నెలలో ఇది రెండో సంఘటన



## ప్రశాంత్ కిశోర్ కొత్త మిషన్

- ప్రియాంకతో సీక్రెట్ మీటింగ్
- ఇన్‌సైడ్ స్టోరీ ఇదేనా?
- హాట్ టాపిక్‌గా ప్రియాంకా గాంధీతో పీకే భేటీ
- నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపైనే ప్రధాన చర్చ
- ఇండియా కూటమిలో జన్ సురాజ్ చేరుతుందనే అంచనాలు

## తెలంగాణలో మరో ఎన్నికలకు నగారా!

### ఫిబ్రవరిలో నోటిఫికేషన్..?

- తెలంగాణలో సర్పంచ్ ఎన్నికల హీట్ ముగియడంతో ఇప్పుడు అందరి ఫోకస్ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై పడింది.
- ఈ ఎన్నికల ప్రక్రియ మొదలైతే మళ్లీ గ్రామాల్లో ఎన్నికల కోలాహలం మొదలుకానుంది.
- అటు మున్సిపల్ ఎన్నికలు కూడా జరగాల్సి ఉంది.
- వీటిని ఎప్పుడు నిర్వహిస్తారనేది హాట్‌టాపిక్‌గా మారింది

హైదరాబాద్

తెలంగాణలో పంచాయతీ ఎన్నికల సందడి ముగిసింది. హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేసిన సర్పంచ్ అభ్యర్థులు ఎక్కువ స్థానాల్లో గెలవగా.. బీఆర్ఎస్ కూడా గట్టి పోటీ ఇచ్చింది. మొత్తం మూడు విడతలుగా ఎన్నికలు జరగ్గా.. 1205 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 11,497 స్థానాలకు ఎన్నికలు జరగ్గా.. 1,25,23,137 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 85.360 శాతం పోలింగ్ నమోదైంది. కాంగ్రెస్ మద్దతుదారులు 7,010, బీఆర్ఎస్ మద్దతుదారులు 3502 మంది గెలిచారు. ఇక బీజేపీ 688 స్థానాలను దక్కించుకుంది. సర్పంచ్ ఎన్నికలు ముగియడంతో ఇప్పుడు అందరూ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనేది - మిగతా3లో





## ధ్యానం చేస్తున్న వారి మనసు ఏకాగ్రతతో ఉంటుంది

- కన్హా శాంతివనంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం
- ప్రపంచ ధ్యాన దినోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్
- ఈ కార్యక్రమానికి హాజరైన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, మంత్రి శ్రీధర్‌బాబు
- మానసిక ప్రశాంతత కోసం అందరూ ధ్యానం చేయాలి
- "భావోద్వేగాలను అదుపులో ఉంచుకునేందుకు ధ్యానం ఉపకరిస్తోంది
- ధ్యానం చేస్తున్న వారి మనసు ఏకాగ్రతతో ఉంటుంది

హైదరాబాద్

భావోద్వేగాలను అదుపులో ఉంచుకునేందుకు ధ్యానం ఉపకరిస్తుందని ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు. ధ్యానం చేస్తున్న వారి మనసు ఏకాగ్రతతో ఉంటుందని తెలిపారు. మానసిక ప్రశాంతత కోసం అందరూ ధ్యానం చేయాలని సూచనలు చేశారు. రంగారెడ్డి జిల్లా చేగూరులోని కన్హా శాంతివనంలో హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్, శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం 2025 కార్యక్రమాన్ని - మిగతా3లో

## రాష్ట్రపతి నిలయంలో గ్రాండ్‌గా 'ఎట్ హోమ్'..

### గవర్నర్, సీఎం సహా మంత్రుల హాజరు

### తేనీటి విందుతో పాటు పసందైన తెలంగాణ వంటకాలకు అతిథులు ఫిదా



## కిషన్‌రెడ్డి తెలంగాణకు తెచ్చింది ఏమైనా ఉందా?



- టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్
- కేంద్రంలోని బీజేపీ 12 ఏళ్ల పాలనపై రాష్ట్రంలోని మా రెండేళ్ల పాలనపై చర్చకు సిద్ధమా?
- రాష్ట్ర అభివృద్ధికి కిషన్‌రెడ్డి మోకాలు అడ్డుతున్నారు
- మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణలను కిషన్‌రెడ్డి అడ్డుకున్నారు
- కేసీఆర్, హరీష్ చేసిన తప్పిదాల వల్లే నదీజాలల సమస్యలు వచ్చాయి
- కేసీఆర్ ప్రజా జీవితంలో ఉంటే సంతోషమే..

హైదరాబాద్


కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ కిషన్‌రెడ్డిపై టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ధ్వజమెత్తారు. కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి తెలంగాణకు తెచ్చింది ఏమైనా ఉందా? అని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ 12 ఏళ్ల పాలనపై రాష్ట్రంలోని మా రెండేళ్ల పాలనపై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. రాష్ట్ర అభివృద్ధికి కిషన్‌రెడ్డి మోకాలు అడ్డుతున్నారని, మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణలను కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని మహేష్‌గౌడ్ మండిపడ్డారు. తాము ఇచ్చిన హామీల్లో మెజార్టీ హామీలను నెరవేర్చామన్నారు మహేష్‌గౌడ్. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రజా జీవితంలో ఉంటే సంతోషమేనన్నారు - మిగతా3లో




## బంగ్లాదేశీయులు అక్రమంగా భారత్‌లోకి వచ్చేందుకు కాంగ్రెస్ సాయం

- 'ఏదైనా మంచి చేద్దాం అనుకుంటే కాంగ్రెస్ దానికి అడ్డుపడుతుంది'
- "కాంగ్రెస్ పార్టీ దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో మునిగిపోయింది
- అసోంలోకి బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులు రావడం వారికి కావాలి
- ప్రతిపక్ష పార్టీకి అసోం ప్రజల అస్థిత్వం, గౌరవంపై ఆందోళన లేదు
- అధికారంలోకి రావడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది

## రెండేళ్లు ఆగాం... ఇక ఆగేది లేదు



- సుదీర్ఘకాలం తర్వాత కేసీఆర్ ప్రెస్ మీట్
- సమైక్య పాలనలో అత్యంత వివక్షకు గురైన జిల్లా.. మహబూబ్‌నగర్ జిల్లా
- ఇక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటామని హెచ్చరిక
- భూములు అమ్మడం తప్ప ఈ ప్రభుత్వం చేస్తున్నదేమీ లేదని విమర్శలు
- నీ ఫ్యూచర్ సిటీ ఎవరికి కావాలి.. రేవంత్ రెడ్డిపై కేసీఆర్ ఫైర్
- ప్రజలు ఎక్కడ చూసినా బీఆర్ఎస్ రావాలని కోరుకుంటున్నారు
- పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో గ్రామగ్రామాన ప్రజా ఉద్యమాలు చేస్తాం.. బహిరంగ సభలు పెడతాం

హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటే తెలంగాణ పాలిట పెను శాపంగా మారిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ముఖ్యంగా సమైక్య పాలనలో మహబూబ్‌నగర్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేసీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. సమైక్య అంధ్రప్రదేశ్‌లో అత్యంత వివక్షకు గురైన జిల్లా పాత మహబూబ్‌నగర్ జిల్లా అని తెలిపారు. ' కృష్ణా జిల్లా ప్రవేశించేదే మహబూబ్‌నగర్ జిల్లా. 300 కి.మీ. కంటే ఎక్కువ - మిగతా3లో

# 'పంచాయతీ చట్టాలు అన్ని రాష్ట్రాల్లో ఒకే రకంగా ఉండాలి'




అఖిల భారత పంచాయత్ పరిషత్ 18 వ జాతీయ మహాసభల్లో భాగంగా కర్ణాటక రాష్ట్రంలో గదగ్ మహాత్మా గాంధీ రూరల్ డెవలప్మెంట్ & పంచాయతీ డెవలప్మెంట్ యూనివర్సిటీ లో జరిగిన సభలో అఖిల భారత పంచాయతీ పరిషత్ జనరల్ సెక్రటరీ, ఆంధ్ర ప్రదేశ్ శాఖ అధ్యక్షులు వీ. చిదంబర రెడ్డి ప్రసంగిస్తూ...స్థానిక సంస్థల అవశ్యకతను, సర్పంచుల విధులు, నిధులు, విడుదల పై చర్చించి 2011 సెన్సెస్ ప్రకారం కేంద్ర నిధులు గ్రామ పంచాయతీలకు విడుదల చేస్తున్నారని, అప్పటి జనాభా అవసరాలకు, ఇప్పటి 2025. జనాభా అవసరాలకు సరిపడా సదుపాయాలకు 4 రెట్లు పెరిగినది కావున గ్రాంట్ 4 రెట్లు పెంచవలసిన అవసరం ఉందని, ఇండియా 1 అని నాయకులు మాటలు చెప్తున్నారని, దేశం అంతా పంచాయతీ చట్టాలు ఒకే రకంగా ఉండాలని, అయితే ఒకో రాష్ట్రం లో ఒక విధంగా అమలు చేస్తున్నారని, కేరళ రాష్ట్రంలో మాత్రమే సర్పంచుల విధులు చాలా బాగున్నాయని, గ్రామ పంచాయతీ వ్యవస్థ ఉద్యోగులు, వారి జీతాలు, పని తీరు సర్పంచుల ఆదేశాలు మేరకే జరుగుతాయని.గ్రామాలకు మీూ,వీూ నిధులు వినియోగించాలి అంటే గ్రామ సభ, సర్వ సభ్య సమావేశం లో పంచాయతీ రిజల్యూషన్ ద్వారా అధికారులు నడుచుకుంటారు. స్థానిక సంస్థలలో (సర్పంచి /ఎంపిటిసి/కౌన్సిలర్/ జడ్పీటీసీ/కార్పొరేటర్ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు కనీస విద్యార్థత ఉండేలా చట్టం తేవాలని, గౌరవ వేతనం దేశం మొత్తం ఒకే విధంగా ఉండాలని,మీూ,వీూ,మీూజ లకు పింఛను రిటైర్డ్ అయినాక స్థానిక సంస్థల ప్రతినిధులకు ఇచ్చే చట్ట సవరణ చేయాలని , గత ప్రభుత్వం లో మాజీ ముఖ్యమంత్రి గౌ.శ్రీ.ూ జగన్ మోహన్ రెడ్డి గారు ప్రతి గ్రామంలో సచివాలయం, హాస్పిటల్, రైతు భరోసా,గ్రంథాలయం, డైరీల సముదాయాలు ఏర్పాటు చేసి దాదాపు ప్రతి గ్రామంలో 11 నుంచి 13 మంది ఉద్యోగులు పని చేసేలా చేశారు. ప్రతి రోజూ ఈ సముదాయాలకు వందల సంఖ్యలో ప్రజలు తమ అవసర నిమిత్తం వందలాదిగా వచ్చేవారు. ప్రభుత్వం మార్పు వల్ల, ఇప్పటి ప్రభుత్వశీ ఉద్యోగులను కుదించి మరీ అన్యాయంగా ఒకరో, ఇద్దరో వస్తున్నారు. ప్రజలకు చాలా ఇబ్బంది ఉంటుందని, ఉద్యోగులను నియామకం చేయాలని. పై విషయాల పై కమిటీ చర్చించి.. కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రి గారి దృష్టి కి మరియు ప్రధాన మంత్రి గారిని మనం కలవాల్సిన అవసరం ఉందని అఖిల భారత పంచాయత్ పరిషద్ అధ్యక్షులు, మాజీ యూనియన్ మినిస్టర్ శ్రీ సుభోద్ కాంత్ సహాయి గారిని కోరగా.. సభలో అందరూ సహకారం అందిస్తామని చెప్పారు

# బంగ్లాదేశీయులు అక్రమంగా భారత్‌లోకి వచ్చేందుకు కాంగ్రెస్ సాయం




దేశవ్యతిరేక కార్యకలాపాలతో పాటు అక్రమంగా బంగ్లాదేశీయులు భారత్‌లోకి స్థిరపడేందుకు సాయం చేస్తున్నారంటూ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. కాంగ్రెస్ హయాంలో రైతుల కష్టాలను వినే నాథుడే లేకుండాపోయాడని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాతే రైతు సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. అసోంలో రెండో రోజూ పర్యటించిన ప్రధాని మోదీ, డిబ్రూగడ్‌లో రూ. 10 వేల 601 కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన బ్రౌన్ ఫీల్డ్ యూరియా ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 'ది అస్సాం వ్యాలీ ఫెర్టిలైజర్ కంపెనీ లిమిటెడ్' 2030 నాటికి ఏటా 12.7లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఈ యూరియా ప్లాంట్‌ను నిర్మించనుంది. కాంగ్రెస్ పాలనలో సాంకేతికత పాతదైపోయి ఎరువుల ప్లాంట్‌లు మూతపడినప్పటికీ పట్టించుకోలేదని ప్రధాని దుయ్యబట్టారు. 2014లో దేశంలో యూరియా ఉత్పత్తి 225 లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా పది, 11 ఏళ్లు కష్టపడిన తర్వాత అది 306 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందని మోదీ వివరించారు. "అసోం మాదిరిగానే దేశంలోని ఇతర రాష్ట్రాల్లోనూ ( కాంగ్రెస్ పాలనలో) అనేక యూరియా పరిశ్రమలు మూతపడ్డాయి. అప్పుడు రైతులు పడిన కష్టాలు గుర్తుకు తెచ్చుకోండి. యూరియా కోసం రైతులు బార్లు తీరేవారు. యూరియా దుకాణాల్లో పోలీసులను మోహరించేవారు. రైతులపై లాఠీఛార్జ్ చేసేవారు. కాంగ్రెస్ చెడగొట్టిన ఈ వ్యవస్థలను సరిచేసేందుకు మా ప్రభుత్వం మొత్తం శక్తినంతా ఉపయోగిస్తోంది. ఎంతచేసినా సరే 11 ఏళ్ల తర్వాత కూడా ఇంకా మేము చేయాల్సింది చాలా ఉండిపోయింది. కాంగ్రెస్ పాలనలో యూరియా పరిశ్రమలు మూతపడ్డాయి. మా ప్రభుత్వం గోరఖ్‌పూర్, సింద్రీ, బరౌనీ, రామగుండం వంటి అనేక ప్లాంట్లను తిరిగి ప్రారంభించింది. ఈ చర్యల వల్ల యూరియా రంగంలో స్వయం స్వావలంబన సాధించే దిశగా బలమైన అడుగులు పడుతున్నాయి."

**'ఏదైనా మంచి చేద్దాం అనుకుంటే కాంగ్రెస్ దానికి అడ్డుపడుతుంది'**

"కాంగ్రెస్ పార్టీ దేశ వ్యతిరేక కార్యకలాపాల్లో మునిగిపోయింది. అసోంలోకి బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులు రావడం వారికి కావాలి. ప్రతిపక్ష పార్టీకి అసోం ప్రజల అస్థిత్వం, గౌరవంపై ఆందోళన లేదు. అధికారంలోకి రావడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది. అందుకోసమే ఓటర్ జాబితా సవరణను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది. నేను ఏదైనా మంచి చేద్దాం అనుకుంటే కాంగ్రెస్ దానికి అడ్డుపడుతుంది. అసోం ప్రజల ఆత్మగౌరవానికి, గుర్తింపును, భూమిని కాపాడేందుకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుంది. అసోంను శక్తిమంతమైన రాష్ట్రంగా చేయడమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యం. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అసోం యువత కలలు నిజం చేసేందుకు కృషి చేస్తోంది." అని నరేంద్ర మోదీ అన్నారు.

**అసోం ఉద్యమంలో అమరులైనవారికి ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు**

అంతకుముందు అసోం ఉద్యమంలో అమరులైనవారికి ప్రధాని నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు. పశ్చిమ బొరగావ్‌లో స్వాహిద్ స్మారకాన్ని సందర్శించిన మోదీ, అసోం ఉద్యమంలో అమరులైన 860 మందికి నివాళులు అర్పించారు. అసోం ముఖ్యమంత్రి హిమంత బిస్వాశర్మ అమరుల వివరాలను ప్రధానికి వివరించారు. అంతకుముందు బ్రహ్మపుత్ర నదిలో క్రూయిజ్‌లో మోదీ ప్రయాణించారు. క్రూయిజ్‌లోనే 'పరీక్షా పే చర్చ'లో భాగంగా ప్రతిభావంతులైన 25 మంది విద్యార్థులతో ఆయన ముచ్చటించారు.

# ప్రశాంత్ కిశోర్ కొత్త మిషన్

కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీతో రాజకీయ వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ కన్వీనర్ ప్రశాంత్ కిశోర్ రహస్య భేటీ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. డిసెంబరు 15న ఢిల్లీ వేదికగా దాదాపు రెండు గంటల పాటు జరిగిన ఈ ప్రైవేటు సమావేశంలో ఏయే అంశాలపై చర్చించారనే దానిపై సస్పెన్స్ నెలకొంది. దీంతో బిహార్‌లో కాంగ్రెస్ పార్టీ కోసం ఒక ప్రధాన ప్రాజెక్టును ప్రశాంత్ కిశోర్ చేపడతారనే ప్రచారం మొదలైంది. వచ్చే సంవత్సరం(2026) అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కేరళ, అసోం, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో హస్తం పార్టీకి పీకే చేదోడుగా నిలిచే అవకాశాలు ఉన్నాయనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈనేపథ్యంలో పీకే, ప్రియాంకాగాంధీ రహస్య సమావేశం లోతుపాతులపై ఓ లుక్ వేద్దాం.

**పీకేతో భేటీపై ప్రియాంక ఏం చెప్పారు?**

తాజాగా పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో పాల్గొనేందుకు ప్రియాంకా గాంధీ వచ్చినప్పుడు, ప్రశాంత్ కిషోర్‌తో భేటీపై ఆమెను మీడియా ప్రశ్నించింది. దీనికి ప్రియాంక బదులిస్తూ.. "ఇది కూడా ఒక ప్రశ్నేనా?" అన్నారు. "కేంద్ర ప్రభుత్వం లోక్‌సభను ఎందుకు పనిచేయనివ్వడం లేదు. సభ కార్యకలాపాలకు పదే పదే అంతరాయం ఎందుకు కలిగిస్తోంది ? ఈ విషయాలపై మీరు ఎందుకు అడగరు?" అని ప్రియాంక పేర్కొన్నారు.

**ప్రియాంక నాయకత్వ పటిమపై పీకే అభిప్రాయమేంటి ?**

ప్రియాంకా గాంధీని పీకే ఎందుకు కలిశారు అనేది తెలుసుకునే ముందు, ఆమె నాయకత్వ పటిమపై పీకేకు ఉన్న వ్యక్తిగత అభిప్రాయాలను మనం తెలుసుకోవాలి. ప్రియాంక రాజకీయంగా ప్రతిభావంతురాలు అని గతంలో చాలాసార్లు పీకే కొనియాడారు. రాహుల్ గాంధీతో పోలిస్తే ప్రియాంకాగాంధీతోనే పీకే చనువుగా ఉంటారు. రాజకీయ అంశాలపై ఆమెతో స్వేచ్ఛగా చర్చిస్తుంటారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి బలమైన గొంతుకలుగా రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ ఉన్నారు. వారికి రాజకీయ గురువుగా తల్లి సోనియాగాంధీ వ్యవహరిస్తున్నారు. సోనియా దిశానిర్దేశంలో రాహుల్, ప్రియాంక ముందుకు సాగుతున్నారు.

**ప్రియాంకను పీకే ఎందుకు కలిశారు?**

ప్రశాంత్ కిశోర్‌కు కాంగ్రెస్‌తో పాటు విపక్ష ఇండియా కూటమిలోని అన్ని పార్టీల అగ్రనేతలతోనూ బలమైన సంబంధాలు ఉన్నాయి. తమిళనాడు సీఎం స్టాలిన్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీలకు కూడా పీకే సన్నిహితుడే. కేరళ, అసోం రాష్ట్రాల రాజకీయ సమీకరణాలపైనా ఆయనకు మంచి అవగాహన ఉంది. ఇటీవలే బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో విపక్ష ఇండియా కూటమి ఘోర పరాజయాన్ని ఎదుర్కొంది. దీంతో ఆ కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారిందనే టాక్ మొదలైంది. ఈనేపథ్యంలో పీకే సుదీర్ఘ అనుభవాన్ని, విస్తృత రాజకీయ పరిచయాలను వినియోగించుకోవాలనే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉండొచ్చనే అంచనాలు వెలువడుతున్నాయి. ఈక్రమంలోనే కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకా గాంధీతో పీకే భేటీ అయి ఉండొచ్చని అంటున్నారు. భవిష్యత్ రాజకీయ ప్రణాళికలు, సమీకరణాలపై వారి మధ్య చర్చ జరిగి ఉండొచ్చని చెబుతున్నారు.

**ఆ పోరాటాన్ని బలోపేతం చేయడమే మా టార్గెట్ : జన్ సురాజ్**

ప్రియాంకా గాంధీతో పీకే భేటీకి సంబంధించిన వివరాల గురించి జన్ సురాజ్ పార్టీ బిహార్ రాష్ట్ర అధ్యక్షుడు మనోజ్ భారతిని 'ఈటీవీ భారత్' పలు ప్రశ్నలు అడిగింది. బీజేపీకి వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలనే ప్రశాంత్ కిశోర్ విజన్ ఈ మీటింగ్‌లో స్పష్టంగా కనిపిస్తోందని ఆయన చెప్పారు. ఇందులో భాగంగానే ప్రియాంకా గాంధీ, మమతా బెనర్జీ లాంటి నేతలను పీకే కలుస్తున్నారని తెలిపారు. బిహార్ తరహాలో ఇతర రాష్ట్రాల్లో బీజేపీకి గెలుపు దక్కకుండా అడ్డుకోవాలనే సంకల్పంతో పీకే ఉన్నారని మనోజ్ భారతి పేర్కొన్నారు. అయితే పీకే ప్రయత్నాలకు కాంగ్రెస్, ఇతర విపక్ష పార్టీల నుంచి రాబోయే రోజుల్లో ఎలాంటి మద్దతు లభిస్తుందనేది వేచి చూడాలి.

**జనవరి 15లోగా పీకే కీలక నిర్ణయం**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ప్రశాంత్ కిశోర్ కొంత విరామం తీసుకొని పాట్నాకు తిరిగి చేరుకున్నారు. ఆయన జనవరి 15 తర్వాత రాష్ట్రంలో మళ్లీ పాదయాత్రను ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. బిహార్‌లోని ప్రతీ బ్లాక్‌ను కవర్ చేస్తూ ఈ యాత్ర ఉంటుందని జన్ సురాజ్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దేశంలోని ఇతర రాష్ట్రాలకు పార్టీని ఇప్పుడే విస్తరించాలా వద్దా అనే దానిపైనా జనవరి 15 కంటే పీకే ఒక నిర్ణయాన్ని తీసుకుంటారని తెలుస్తోంది.

**తగిన సమయం వచ్చాకే ఇతర రాష్ట్రాలకు జన్ సురాజ్**

"జన్ సురాజ్ పార్టీని దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరింప చేయాలనే డిమాండ్లు వస్తున్నాయి. చాలా రాష్ట్రాల వాళ్లు ఈవిషయంపై పీకేకు విన్నపాలు చేశారు. కానీ ఆ విషయంలో మేం తొందరపడం. తొలుత మా ఫోకస్ మొత్తం బిహార్ రాష్ట్రంపైనే ఉంటుంది. తగిన సమయం వచ్చినప్పుడే బిహార్ అవతల జన్ సురాజ్ పార్టీని విస్తరిస్తాం. ఇటీవలే బిహార్ ఎన్నికల్లో మా పార్టీ ఓటమికి గల కారణాలను తెలుసుకుంటున్నాం. వాటిని సమీక్షించుకొని భవిష్యత్ కార్యాచరణను రెడీ చేసుకుంటాం. మేం మా అసెంబ్లీ అభ్యర్థులను ఆలస్యంగా ప్రకటించాం. కనీసం రెండున్నర నెలల ముందే అభ్యర్థులను మేం ప్రకటించి ఉంటే, పరిస్థితి భిన్నంగా ఉండేది. మా పార్టీ ఇప్పుడు బిహార్‌లో బ్లాక్ స్థాయిలో బలంగా ఉంది. జన్ సురాజ్ పార్టీకి ఓట్లు వేస్తే ఆర్‌జేడీ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందనే భయాన్ని ఎన్నికల టైంలో వ్యాపింపజేశారు. ఇది మా పార్టీకి ప్రతికూలించింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటానికి సరిగ్గా కొన్ని రోజుల ముందు కోట్లాది మంది మహిళల బ్యాంకు ఖాతాల్లో రూ.10వేలను నీతీశ్ సర్కారు జమచేసింది. తద్వారా ప్రజలను ప్రలోభపెట్టింది. దీనిపై మేం హైకోర్టు,సుప్రీంకోర్టులలో రిట్ పిటిషన్ దాఖలు చేయబోతున్నాం" అని జన్ సురాజ్ పార్టీ బిహార్ రాష్ట్ర అధ్యక్షుడు మనోజ్ భారతి తెలిపారు.


**పీకే, కాంగ్రెస్ మధ్య గ్యాప్ పెంచిన '2022'**

ప్రశాంత్ కిశోర్ రాజకీయ వ్యూహకర్తగా చాలా ఫేమస్ అయ్యారు. ఆయన సలహాలు పొందిన చాలా ప్రాంతీయ పార్టీలు ఆశించిన ఫలితాలను సాధించాయి. కానీ కాంగ్రెస్ పార్టీకి మాత్రం ఆయన ఐడియాలు కలిసి రాలేదు. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్, సమాజ్‌వాదీలతో పీకే ఏర్పాటు చేయించిన కూటమి సక్సెస్ కాలేకపోయింది. అయినప్పటికీ విపక్ష కూటమిలోని అన్ని పార్టీలతో పీకేకు మంచి సంబంధాలే ఉండేవి. ఈక్రమంలో 2021 సంవత్సరంలో కాంగ్రెస్ అగ్రనేతలతో సమావేశమైన పీకే, మొత్తం పార్టీని పునర్ వ్యవస్థీకరణ చేస్తేనే భవిష్యత్ ఎన్నికల్లో గెలవడం సాధ్యమవుతుందని ప్రతిపాదించారు. అనంతరం పలుమార్లు కాంగ్రెస్ అగ్రనేతలతో దీనిపై ఆయన చర్చించారు. చివరకు 2022 ఏప్రిల్‌లో కాంగ్రెస్ పార్టీ పునర్ వ్యవస్థీకరణ ప్లాన్‌ను ప్రియాంకాగాంధీ, రాహుల్ గాంధీ సమక్షంలో సోనియాగాంధీకి పీకే సమర్పించారు. అవసరమైతే తాను కూడా కాంగ్రెస్‌లో చేరుతానని అప్పట్లో పీకే ప్రతిపాదించారు. కానీ కాంగ్రెస్ పార్టీ పునర్ వ్యవస్థీకరణ ప్లాన్‌ను సోనియా తిరస్కరించారు. ఈవిధంగా పీకే, కాంగ్రెస్ పార్టీ మధ్య గ్యాప్ ఏర్పడిందని అప్పట్లో మీడియాలో కథనాలు వచ్చాయి.

**పీకే టార్గెట్స్ ఇవేనా ?**

ఈనేపథ్యంలో 2026లో జరగబోయే నాలుగు కీలకమైన రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై ప్రత్యేక ఫోకస్‌తో పీకే పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఈవిషయంలో కాంగ్రెస్‌తో కలిసి పనిచేయాలనే ఆసక్తితో ఆయన ఉన్నారు. ఇందుకోసం ప్రియాంకాగాంధీ ద్వారా మార్గాన్ని సుగమం చేసుకునే ప్రయత్నంలో పీకే ఉన్నట్లు సమాచారం. భవిష్యత్తులో బిహార్‌లో విపక్ష ఇండియా కూటమితో కలిసి బీజేపీపై రాజకీయ పోరాటం చేయాలనే ఆలోచన కూడా పీకేకు ఉందని అంటున్నారు.

## ఆర్ఎస్ఎస్‌కు ఎటువంటి రాజకీయ ఉద్దేశం లేదు



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌కు ఎటువంటి రాజకీయ అజెండా లేదని ఆ సంస్థ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. ఆదివారం కోల్‌కతాలో జరిగిన సంఘ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సంఘ్ గమ్యాలను బీజేపీ దృష్టికోణంతో చూస్తున్నారని ఇది చాలా తప్పని మోహన్ భగవత్ హెచ్చరించారు. ప్రస్తుతం కాషాయపార్టీ హవా దేశవ్యాప్తంగా నడుస్తోంది. వరుసగా మూడోసారి గెలిచి కేంద్రంలో అధికారం ఏర్పాటు చేయడంతో పాటు చాలా రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. అయితే చాలా మంది బీజేపీకి బ్యాక్‌గ్రౌండ్‌లో ఆర్ఎస్ఎస్ పనిచేస్తుందంటుంటారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ రెండింటి భావజాలాలు దాదాపు ఒకటే అని అంటుంటారు. అయితే ఆర్ఎస్ఎస్ చీఫ్ ఈ మేరకు సంచలన ప్రకటన చేశారు. స్వయంసేవక్ సంఘ్ భావనలను సంకుచిత భావజాలంతో చూడడం చాలా తప్పని మోహన్ భగవత్ అన్నారు. "చాలా మంది బీజేపీ దృష్టితో సంఘ్‌ని చూస్తారు. ఇది చాలా తప్పు. ఆర్ఎస్ఎస్‌కు ఎటువంటి రాజకీయ ఉద్దేశం లేదు. కేవలం హిందూ సమాజం రక్షణ అభివృద్ధి కోసమే ఆర్ఎస్ఎస్ పనిచేస్తుంది". అని ఆయన తెలిపారు. సంఘ్ ప్రజలను ఉన్నతమైన వ్యక్తులుగా మారేలా చేస్తోందని వారిలో నైతిక విలువలు పెంపొందించేలా శిక్షణ ఇస్తుందని ఆయన తెలిపారు. తద్వారా వారు భారతదేశ గౌరవాన్ని పెంపొందించడంతో పాటు దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతారని అన్నారు. సంఘ్ కార్యకలాపాలన్ని దేశం బాగు కోసం హిందు సమాజ రక్షణ కోసం ఉంటాయి. అయితే చాలా మంది సంఘ్‌ను ముస్లిం వ్యతిరేకిగా భావిస్తారని కాని అది అవాస్తవమని తెలిపారు. భారత్ మరోసారి విశ్వగురుగా మారుతుందని ఆ విధంగా సమాజాన్ని రూపొందించడం ఆర్ఎస్ఎస్ బాధ్యతని మోహన్ భగవత్ పేర్కొన్నారు.

## వీజీ జీ రామ్‌జీ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం.. కనుమరుగైన గాంధీ పేరు..!




మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మారుస్తూ కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన వీబీ గ్రామ్ బిల్లు 2025కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. నరేంద్ర మోడీ సర్కార్ సంకల్పించిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్(గ్రామిన్) బిల్లుపై ఆదివారం ముర్ము సంతకం చేశారు. దాంతో.. దాంతో.. దాదాపు ఇరవై ఏళ్లుగా కరువు పనిగా కొనసాగుతున్న ఎంజీనరేగా చట్టం కనుమరుగవ్వనుంది. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా పలు సంస్కరణలకు రూపమిస్తున్న మోడీ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొత్త పేరుతో కొనసాగించనుంది. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలకు 100 రోజులు ఉపాధి కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం 2005లో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చింది. అయితే.. మోడీ ప్రభుత్వం ఈ పథకం నుంచి గాంధీ పేరున తొలగించాలనే ఉద్దేశంతో కొత్త చట్టంతో వస్తోంది. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్(గ్రామిన్) బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపింది ప్రభుత్వం. ఆదివారం ఆ బిల్లుపై ప్రెసిడెంట్ సంతకం చేశారు. ఈ కొత్త స్కీమ్‌లో పని దినాలతో పాటు వేతనం కూడా పెంచిన విషయం తెలిసిందే. ఇదివరకూ 100 రోజులున్న పని దినాలను 125కు, కనీస వేతనాన్ని కూడా రూ.240కి పెంచారు. అలానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాల్లోనూ కీలక మార్పులు చేశారు. ఇంతకుముందు హిమాలయ పర్వత ప్రాంత రాష్ట్రాల్లో ఈ వాటా 90:10గా ఇతర రాష్ట్రాల్లో 75:25గా ఉండేది. ఇకనుంచి కేంద్ర, రాష్ట్రాలు ఖర్చులను 60:40 శాతంలో భరించనున్నాయి.

## సౌతాఫ్రికాలో కాల్పుల కలకలం.. 9 మంది మృతి

సౌతాఫ్రికాలోని జోహెన్నెస్ బర్గ్ లో కాల్పుల కలకలం చోటుచేసుకుంది. జొహన్నెస్‌బర్గ్ శివారులోని ఓ టౌన్‌షిప్‌లో ఈరోజు ఉదయం ఓ బార్ ముందు దుండగులు విచక్షణారహితంగా కాల్పులు జరిపాడు. దీంతో ఆ చుట్టుపక్కల ఉన్న వారు తొమ్మిది మంది చనిపోయారు. మరో పది మందికి గాయాలయ్యాయి. దుండగులు రెండు కార్లలో అక్కడికి చేరుకుని అకస్మాత్తుగా కాల్పులు జరిపారని పోలీసులు తెలిపారు. తొలుత ఈ ఘటనలో పదిమంది చనిపోయారని ప్రకటించారు. ఆ తర్వాత మృతులు తొమ్మిది మంది అని స్పష్టత ఇచ్చారు. సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నామని, అప్పటికే దుండగులు పారిపోయారని పోలీసులు తెలిపారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించామన్నారు. కాల్పులు జరిగిన ఏరియా చుట్టుపక్కల బంగారు గనులు ఉన్నాయని, అక్కడ కార్మికులే ఎక్కువగా ఉంటారని పోలీసులు వివరించారు. కాగా, ఈ నెలలో దక్షిణాఫ్రికాలో ఇది రెండో సామూహిక కాల్పుల ఘటన. డిసెంబరు 6న ప్రిటోరియా సమీపంలో జరిగిన కాల్పుల్లో మూడేళ్ల చిన్నారిసహా 10 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

## మధ్యప్రదేశ్ అప్పు రూ.4.65 లక్షల కోట్లు..



భోపాల్: మధ్యప్రదేశ్ రాష్ట్ర అప్పు రూ.4.65 లక్షల కోట్లకు చేరింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర మొత్తం బడ్జెట్ రూ.4.21 లక్షల కోట్లను ఇది మించిపోయింది. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్ ఆర్థిక పరిస్థితి, పెరుగుతున్న అప్పులపై ఆ రాష్ట్ర మంత్రులు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో భోపాల్‌లోని కుషాభావు ఠాక్రే కన్వెన్షన్ సెంటర్‌లో ఉత్తర, మధ్య రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశం జరిగింది. కాగా, మధ్యప్రదేశ్ పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ మంత్రి కైలాష్ విజయవర్గియా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ రాష్ట్ర అప్పు రూ.4.65 లక్షల కోట్లకు చేరినట్లు ఆయన తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర మొత్తం బడ్జెట్ రూ.4.21 లక్షల కోట్లను అప్పులు మించిపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు మధ్యప్రదేశ్ ఆర్థిక పరిస్థితి గణనీయంగా క్షీణించిందని మంత్రి కైలాష్ విజయవర్గియా అంగీకరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక ఒత్తిడిని పెంచాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రాంతాల అభివృద్ధికి నగరాలు బాధ్యత వహించాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. అమృత్ మిషన్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన వంటి పథకాలకు కేంద్ర సహాయం మరింత అవసరమని అన్నారు.

# మెడికల్ స్టోర్ గోదాంలో అగ్నిప్రమాదం





**రాజేంద్రనగర్,డిసెంబర్21(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శ్రీరామ హాస్పిటల్ సమీపంలోని అత్తాపూర్‌లోని రాంబాగ్ మారుతినగర్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. అత్తాపూర్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగిన ఈ అగ్ని ప్రమాదం గురించి నివేదించారు. శ్రీరామా హాస్పిటల్ సమీపంలోని మెడికల్ స్టోర్ గోడౌన్ షెడ్ లో మంటలు సంభవించాయి. నివాస గృహాలు ఉండడంతో చుట్టుపక్కల ప్రజలు దుకాణదారులు భయాందోళనకు గురయ్యారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో స్థానికులు సైతం ఆందోళన చెందారు. విద్యుత షార్ట్‌సర్క్యూట్‌తోనే అగ్నిప్రమాదం జరిగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఫైర్‌ఇంజన్లతో అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పి మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే ఆస్తి నష్టం తప్ప ప్రాణనష్టం జరుగలేదని అగ్నిమాపక అధికారులు తెలిపారు.

# బీజేపీలో రచ్చకెక్కిన వర్గపోరు..

## పంచాయతీ ఎన్నికల ఫలితాలతో బహిర్గతం

**ఆధిపత్య పోరుతో సర్పంచ్ అభ్యర్థులు బలి**
**సోషల్ మీడియా వేదికగా ఓ అభ్యర్థి భర్త ఆవేదన**
**మండలాధ్యక్షుడి రాజీనామాతో ఆరోపణలకు బలం**
**మా పార్టీ నేతలే మమ్మల్ని ఓడించడానికి కుట్రలు చేశారన్న మరో అభ్యర్థి**
**విలేకరుల సమావేశంలో సంచలన వ్యాఖ్యలు**
**కమలం పార్టీలో దుమారం**




బీజేపీలో వర్గపోరు తారస్థాయికి చేరుతున్నది. ఆధిపత్య పోరుతో తాము ఓటమి పాలయ్యానని ఆ పార్టీ బలపరిచిన తుమ్మనపల్లి సర్పంచ్ అభ్యర్థి బేతి సులోచన భర్త తిరుపతిరెడ్డి సోషల్ మీడియా వేదిక ఆవేదన వ్యక్తం చేయడం తీవ్ర దుమారం రేపుతున్నది. కరీంనగర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, హుజూరాబాద్ మండలాధ్యక్షుడు రాముల కుమార్ తన దగ్గరికి వచ్చి ఈటల రాజేందర్ మద్దతు తీసుకుంటే మంచిగుండదని.. ఏమైనా అవసరముంటే పార్టీ పరంగా తాము చూసుకుంటామని హామీ ఇచ్చారని, తీరా సమయానికి ఎలాంటి సహాయం అందించకపోవడంతో ఓటమి పాలయ్యామని తిరుపతిరెడ్డి ఆవేదన వెల్లగక్కడం చర్చనీయాంశమైంది. మరోవైపు తనను ఓడించేందుకు ఓ ముఖ్య నేత కుట్రలు పన్నారని జమ్మికుంట వేదికగా కమలాపూర్ సర్పంచ్ అభ్యర్థి పబ్బు సతీశ్ సంచలన వ్యాఖ్యలు చేయడం వర్గపోరుకు అద్దం పట్టింది. బండి సంజయ్, ఈటల ఆధిపత్య పోరులో చాలా మంది సర్పంచ్, వార్డు అభ్యర్థులు ఇలానే ఓటమి చెందారనే చర్చ ఆ పార్టీలో జోరుగా జరుగుతున్నది.

హుజూరాబాద్

బీజేపీలో ఈటల రాజేందర్, బండి సంజయ్ వర్గపోరు తారస్థాయికి చేరుకున్నదా..? అంటే అవుననే తెలుస్తున్నది. సర్పంచు ఎన్నికలతో అది తేటతెల్లమైనట్టు రాజకీయవర్గాల్లో జోరుగా చర్చ సాగుతున్నది. ఇటీవల జరిగిన కొన్ని ఘటనలు, పలు పరిణామాలే అందుకు నిదర్శంగా నిలుస్తున్నవి. వాటిని పక్కన పెడితే ఇటీవల బండి సంజయ్ హుజూరాబాద్‌లోని మధువని గార్డెన్‌లో ముఖ్య కార్యకర్తల సమాశం నిర్వహించగా.. దీనికి రాష్ట్ర నలుమూలల నుంచి ముఖ్య నాయకులు హాజరయ్యారు. కానీ, ఈటల మాత్రం రాలేదు. దీంతో బీజేపీలో వర్గపోరు నడుస్తున్నదని సమావేశానికి వచ్చిన కార్యకర్తలు గుసగుసలాడారు. ఆ తర్వాత ఈటల రాజేందర్ కమలాపూర్‌లో తన అనుచరులతో సమావేశమై ఘాటు వ్యాఖ్యలు చేసి.. ఎన్నికల్లో సత్తా ఏంటో నిరూపించుకోవాలని చెప్పకనే చెప్పిన తీరు అప్పట్లో సంచనలంగా మారింది. సర్పంచ్ ఎన్నికల్లో వర్గపోరుతో పలువురు అభ్యర్థులు చాలా మనోవేదన చెందారని, ఒక వర్గం మద్దతు ఇస్తే, మరో వర్గం మద్దతు ఇవ్వలేదని కరడుగట్టిన ఓ బీజేపీ నాయకుడు ఆరోపించాడు. పంచాయతీ ఎన్నికల్లో చాలా గ్రామాల్లో ఇరు వర్గాల అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అందుకనుగుణంగానే కార్యకర్తలు రెండుగా చీలి పోయి ప్రచారం చేశారు. ఈటల సొంత మండలమైన కమలాపూర్‌లోని పలు గ్రామాల్లో ఈటల, బండి వర్గం అంటూ పోటీలో ఉండగా.. సోషల్ మీడియాలోనూ ఈటల, బండి వర్గం అంటూ పెట్టిన పోస్టులు వైరల్ అయ్యాయి. మూడో విడుతలో జరిగిన ఎన్నికల్లో శాలపల్లి-ఇందిరానగర్‌లో బీజేపీ బలపరిచిన సర్పంచు అభ్యర్థి పోటీలో ఉండగానే స్వతంత్ర అభ్యర్థి ప్రవీణ్ కుమార్‌కు ఈటల రాజేందర్ బహిరంగంగానే మద్దతు పలికారు. ఈ విషయం అధిష్టానం దృష్టికి వెళ్లినట్లు తెలిసింది. ఈటల, బండి ఆధిపత్యపోరులో ఎన్నికల్లో గెలిచే స్థానాలు కూడా ఓటమి చెందినట్టు ఆ పార్టీ కార్యకర్తలు చర్చించుకొంటున్నారు. నియోజకవర్గంలో బీజేపీ 20 స్థానాల్లో గెలుపొందగా, అందులో రాజేందర్, సంజయ్ వర్గం అంటూ గెలిచిన చోట కార్యకర్తలు చెప్పుకొంటుండం విశేషం.

**పార్టీ అధ్యక్షుడి రాజీనామాతో కలకలం**

బండి, ఈటల వర్గపోరు తీవ్ర స్థాయికి చేరుకున్న తరుణంలో పార్టీ హుజూరాబాద్ మండలాధ్యక్షుడు రాముల కుమార్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించి, రాజీనామా పత్రం జిల్లా అధ్యక్షుడికి పంపించాడు. అందుకు సంబంధించిన వీడియో ఆయన సోషల్ మీడియాలో విడుదల చేయడం ప్రస్తుతం పార్టీలో చర్చనీయాంశమైంది. తనను కుమార్ మోసం చేశాడని తుమ్మనపల్లి సర్పంచ్ అభ్యర్థి భర్త బేతి తిరుపతిరెడ్డి సోషల్ మీడియా వేదికగా పేర్కొన్న కొన్ని గంటలకు పార్టీ మండలాధ్యక్షుడు రాజీనామా చేసిన తీరు పార్టీలో కలకలం రేపుతున్నది. అయితే రాజీనామాకు వ్యక్తిగత కారణాలే అని పేర్కొన్నప్పటికీ లోతుగా చూస్తే పార్టీలో మరో ప్రచారం జరుగుతున్నది. బీజేపీ బలపరిచిన అభ్యర్థులకు కొంత ఆర్థిక సహాయం చేస్తామని చెప్పిన పెద్ద నాయకులు చివరకు చేతులెత్తేయడంతో పోటీలో ఉన్న అభ్యర్థులకు తాను సమాధానం చెప్పలేక ఇబ్బంది పడ్డాడని, అందుకే కుమార్ రాజీనామా చేసినట్టు తెలుస్తున్నది.

**మా పార్టీ నేతలే ఓడించడానికి కుట్రలు**

మా పార్టీ ముఖ్య నేతనే తనను ఓడించడానికి కుట్రలు పన్నారని, సమయం వచ్చినపుడు సాక్ష్యాధారాలతో బయటపెడతానని బీజేపీ బలపరిచిన కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీశ్ పేర్కొన్నాడు. జమ్మికుంటలో గురువారం బీజేపీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఈటల రాజేందర్ సొంత గ్రామం కమలాపూర్‌లో తనను అభ్యర్థిగా నిలబెట్టారని చెప్పాడు. అయితే తనను ఓడగొట్టేందుకు ఓ కీలకనేత ఇతర పార్టీ అభ్యర్థితో కుమ్మక్కయ్యారని, తాను ఓడిపోతే ఈటల సొంత గ్రామంలో పట్టులేదని పార్టీలో చెప్పేందుకు ఆ ముఖ్యనేత కుయుక్తులు పన్నారని ఆరోపించాడు. ముఖ్యనేత, అతని అనుచరులు ప్రతిపక్ష పార్టీ నాయకులతో చేతులు కలుపడంతో కమలాపూర్ మండలంలో ఆరుగురు అభ్యర్థులు పదిలోపు ఓట్లతో ఓడిపోయారని చెప్పాడు. ఏడుగురు అభ్యర్థులు గెలిస్తే, ఇద్దరు మాత్రమే గెలిచారని ప్రచారం చేస్తున్నారని, ఇదంతా చూస్తుంటే మమ్మల్ని ఓడించి రాజేందర్ ఉనికి లేదని కొందరు నాయకులు కుట్రలు పన్నుతున్నారని చెప్పాడు. అయితే ఎక్కడా బండి సంజయ్ పేరు ఎత్తకపోగా, నియోజకవర్గంలో గెలిచిన బీజేపీ బలపరిచిన అభ్యర్థులు కేవలం ఈటల చరిష్మాతోనే గెలిచారనడం చూస్తే బీజేపీలో వర్గపోరు ఉందని స్పష్టమవుతున్నది. ఏదేమైనా బేతి తిరుపతిరెడ్డి చేసిన వ్యాఖ్యలు, పార్టీ మండలాధ్యక్షుడు కుమార్ రాజీనామా అంశం, జమ్మికుంటలో బీజేపీ నాయకుల ప్రెస్‌మీట్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి.

# 'ప్రమాణమే' ప్రామాణికం




**అశ్వారావుపేట :** గ్రామ పంచాయతీలకు కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యుల పదవీ కాలం లెక్కింపును ప్రమాణ స్వీకారం రోజు నుంచే ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకుంటుంది. ఆరోజు నుంచే సాంకేతికంగా పాలకవర్గాలు అధికారం పొందుతాయని తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం స్పష్టం చేస్తోంది. కౌంటింగ్ రోజు ఎన్నికల అధికారి ఇచ్చిన ధ్రువీకరణ కేవలం గెలుపును మాత్రమే సూచిస్తుంది తప్ప వెంటనే అధికారం రాదు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గ్రామ పంచాయతీల ఎన్నికలు మూడు విడతల్లో పూర్తయ్యాయి. కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఈ నెల 22న ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలో గ్రామ పంచాయతీల ఎన్నికల ప్రక్రియ బుధవారంతో పూర్తయింది. ఇక గెలుపొందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంది. ఇందుకోసం పంచాయతీ రాజ్ కమిషనర్ ఈ నెల 22న కొత్త పాలకవర్గాల ప్రమాణ స్వీకారం ఉంటుందని స్పష్టం చేశారు. ఈ నెల 11, 14, 17 తేదీల్లో మూడు విడతలుగా జరిగిన ఎన్నికల్లో అభ్యర్థులు విజయం సాధించినప్పటికీ వారికి సాంకేతికంగా అధికారం రాదు. ప్రమాణ స్వీకారాన్నే ప్రభుత్వం ప్రామాణికంగా తీసుకుంటుంది. అప్పటి నుంచే వారి పదవీ కాలం లెక్కలోకి వస్తుంది. గెలుపొందిన రోజు ఎన్నికల అధికారులు ఇచ్చే ధ్రువీకరణ కేవలం విజేతగా గుర్తింపును మాత్రమే సూచిస్తుంది. ఓట్ల లెక్కింపు రోజు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు గెలుపొందిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ పత్రాలు ఆయా అభ్యర్థులు గెలిచినట్లు గుర్తింపును సూచిస్తాయి. వీటితో సాంకేతికంగా అధికారం వారికి రాదు. అధికార బదిలీ కోసం తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ రాజ్ చట్టంలో కొన్ని నిబంధనలను రూపొందించింది. ప్రమాణ స్వీకారానికి ముందు గెలుపొందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఎజెండాతో కూడిన రిజిస్టర్‌ను అధికారులు గెలుపొందిన వారి ఇంటికి పంపించి సంతకాలు తీసుకుంటారు. పంచాయతీ కార్యాలయంలో పాలక మండలి ప్రమాణ స్వీకారం తర్వాత తొలి సమావేశం ఏర్పాటుపైనా ఎజెండా రిజిస్టర్‌లో పేర్కొంటారు. ప్రమాణ స్వీకారం రోజున ప్రభుత్వం నుంచి వచ్చిన ప్రమాణ పత్రాన్ని గెలిచిన వారితో ప్రత్యేక అధికారి చేత చదివించి ప్రమాణ స్వీకారం చేయిస్తారు. అనంతరం సమావేశ హాజరు రిజిస్టర్‌లో సంతకం చేయించడం ద్వారా సాంకేతికంగా కొత్త పాలకవర్గాలకు అధికారం వస్తుంది. ఈ తర్వాత పాలకమండలి తొలి సమావేశంలో మినిట్స్ తీర్మానం రిజిస్టర్‌లో సంతకాలు చేస్తారు. ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజు నుంచి సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు జాయింట్ చెక్ పవర్ అందించేందుకు అధికారులు స్పెసిమెన్ (సంతకాలు) తీసుకొని ఎంపీడీవోకు, బ్యాంకుకు, ఎస్టీవోలకు అందించడంతో ఆర్థిక లావాదేవీలపై అజమాయిషీ పొందుతారు.

**ప్రమాణం చేసిన రోజునుంచే లెక్క..**

గ్రామ పంచాయతీలకు కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాతే అధికారికంగా పదవుల్లో ఉంటారు. ఆ రోజు నుంచే కొలువుదీరిన పాలకవర్గాల పదవీ కాలం లెక్కలోకి వస్తుంది. తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టంలో పొందుపరిచిన నిబంధనలకు అనుగుణంగా పాలక వర్గాలకు అధికారాలు బదిలీ అవుతాయి. ప్రమాణ స్వీకారోత్సవాలకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నాం.

# సంపాదకీయం

## నవ్వుల పాలవుతున్న ఫిరాయింపుల చట్టం

ఒక పార్టీలో గెలవడం, మరో పార్టీలో చేరడం. అక్కడ మంత్రి పదవి రాక పోతేనో, మరో కారణంతోనో మరో పార్టీ లోకి మారడం. పార్టీ అధికారం కోల్పో తుందంటే అధికారం చేపట్టే పార్టీలో చేర డం వంటివి ఈ మధ్య కాలంలో తరచూ వింటున్నాం.. చూస్తున్నాం. వాస్తవానికి ప్రజాస్వామ్యానికి ప్రధాన మూలస్థంభ మైన రాజకీయాలను నెరపే ప్రజా ప్రతిని ధులు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలిరాజకీయాల్లో పార్టీ ఫిరాయింపులు సర్వసాధారణంగా మారాయి. ఒక పార్టీలో గెలిచి, మరొక పార్టీలోకి వెళ్లడాన్ని నిరోధించేందుకు చట్టంతెచ్చినా, పెద్దగా ప్రయోజనమైతే కనిపించడం లేదు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న నేతల గోడదూకుళ్లకు అడ్డకట్ట పడాలంటే -ఫిరాయింపుల నిషేధ చట్టాన్ని పటిష్టం చేయాలి. రాజకీయ నేతలు ఒక పార్టీ నుంచి మరొక పార్టీ గూటికి చేరడాన్ని సూచించే ఆయా రామ్- గయా రామ్ సంస్కృతి భారతదేశంలో కొత్తేమీ కాదు. చాలా రాష్ట్రాల్లో నాయకులు, ప్రజాప్రతినిధులు పార్టీలు మారిన ఉదంతాలు కోకొల్లలు. రాజ్యాంగంలోని పదో షెడ్యూలులో పొందుపరచిన ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని 1985లో తీసుకొచ్చారు. 1960ల్లో, 70ల్లో పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీలకు ఎన్నికైన సభ్యులు ఇష్టారీతిన పార్టీ ఫిరాయింపులకు పాల్పడేవారు. దాన్ని నిరోధించేందుకు ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. అయితే, చట్టం అమలులోకి వచ్చిన తరవాత కూడా దేశంలో పెద్దసంఖ్యలో ఫిరాయింపులు చోటుచేసుకున్నట్లు రాజ్యాంగం పనితీరును సమీక్షించేందుకు ఏర్పాటు చేసిన జాతీయ కమిషన్ ఆక్షేపించింది. పదో షెడ్యూలు ఎందుకిలా అచేతనంగా మారిపోయిందనేది ప్రశ్నగానే మిగిలిపోయింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, గోవా, మణిపూర్, మధ్యప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్. ఇలా అనేక రాష్ట్రాలలో ఫిరాయింపుల పేరిట ప్రజాప్రతినిధులు సులువుగా పార్టీలు మారుతున్నారు. మరి, ప్రజాతీర్పునకు, పార్టీ ఆదేశాలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిని అనర్హులను చేయాలంటూ 38 ఏళ్ల కిందట తీసుకొచ్చిన ఫిరాయింపులు నిరోధక చట్టం ఏం చేస్తోందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం స్వార్థపూరిత రాజకీయాల చుట్టూనే ప్రజా ప్రతినిధులు తిరుగుతున్నారు. అటు రాజకీయ పార్టీల కు, ఇటు ప్రజా ప్రతినిధులకు నైతిక విలువ లే లేని పరిస్థితి దాపురించింది. పార్టీలు ఫిరాయించడమనేది సర్వసాధారణమై పోయింది. ఫిరాయింపులు పెచ్చరిల్లిపోవ డానికి అన్నీ పార్టీలూ కారణమే. దీనికి అన్నిపార్టీలు బాధ్యత వహించాల్సిన అవ సరముంది. రాజకీయ అవినీతికి, అనిశ్చితి కి, అస్థిరతకు కారణమవుతున్న పార్టీ ఫిరా యింపుల చట్టం గురించి తెలంగాణలో ఇప్పుడు జోరుగా చర్చ సాగుతోంది. రాజ్యాంగం ప్రసాదించిన రాజకీయ స్వేచ్ఛతో తమ రాజకీయ పార్టీల సిద్ధాం తాల బలంతో ప్రజల సమస్యలను పరిష్క రిస్తూ వారి తలలో నాలుకగా మారి వారి అభిమానాన్ని చూ రగొనాల్సిన రాజకీయ విధానానికి కాలం చెల్లింది. ప్రస్తుతం కులాల కుంపట్లు రాజే స్తూ, మత విద్వేషాలను రెచ్చగొడుతూ, ఓటర్లను ప్రలోభపెడుతూ నోట్ల కట్టల ద్వారా ధనవంతులే చట్ట సభల్లోకి ప్రవేశించగలుగుతున్నారు. పార్టీలు సైతం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఓ ప్రజాప్రతినిధిని గెలిపించుకోవడం కన్నా అందులోని సగం ఖర్చుతో ఫిరాయింపు ద్వారా తమ పార్టీలో కలుపుకోవడం సులభమనే కొత్త సిద్ధాంతం వెలుగు లోకి వచ్చింది. ఫిరాయింపులు జరిగినప్పుడు హార్స్ ట్రేడింగ్ ద్వారా ఎమ్మెల్యేలను అంగట్లో సరుకుల్లా కొనుగోలు చేస్తున్నారు. కానీ ప్రభుత్వాలు మాత్రం మా అభివృద్ధి కార్యక్రమాలతో ఆకర్షితులై మా ప్రభుత్వంలో చేరుతున్నారని బుకాయిస్తూ ఫిరా యింపులను ప్రోత్సహిస్తున్నాయి. ఇటు గెలిచిన ఎమ్మెల్యేలు సైతం అధికారంలో వున్న వారికే అన్ని అభివృద్ధి పథకాలు, ఆర్థిక వనరులు సమకూర్చుకునేందుకు అవకాశం ఉంటుందని.. రాజ్యాంగాన్ని విస్మరించి ఫిరాయింపుల ద్వారా అధికారానికి చేరువై స్వామి కార్యంతో పాటు కోట్లకు పడగెత్తాలనే తమ స్వకార్యం కూడా నెరవేరుతోందని భా విస్తున్నారు. ఫలితంగా ప్రతిపక్షమే లేని ప్ర భుత్వాలు కొనసాగుతున్నాయిచర్యల ఫలితంగా చట్టసభల లోపలా, బయటా ప్రజల సమగ్ర అభివృద్ధికి అవసరమైన పాలనా విధానాల రూపకల్పనపై అధికార, విపక్షాల మధ్య అర్థవంతమైన చర్చ జరగాలనే ప్రజాస్వామ్య స్ఫూర్తి కొరవడి ప్రజా స్వామ్యం ప్రశ్నార్థకంగా మారుతోంది. ఫలితంగా ప్రజాస్వామ్యం ఆచరణలో ని యం తృత్వ పాలనా విధానంగా మారుతోంది. ఈ పరిణామం ప్రజలకూ, దేశానికి మంచిది కాదనే భావన సర్వత్రా వెల్లువెత్తుతోంది. ఒక పార్టీ దేశాన్ని, లేదా రాష్ట్రాన్ని పాలించడానికి అవసరమైన మెజార్టీని కలిగివు న్నప్పుడు ఏ పార్టీ టికెట్‌తో నైనా చట్ట సభలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఆ పార్టీ ప్రతిధులుగానే కొనసాగేవారు. కానీ కాల గమనంలో సంకీర్ణాల యుగం ప్రారంభమై జాతీయ పార్టీల ప్రాధాన్యత తగ్గి, ప్రాంతీయ పార్టీలు రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకుని ఇతర జాతీయ పార్టీతో అలెయెన్స్ భాగస్వాములుగా మారి సదరు జాతీయ పార్టీకి కేంద్రంలో అధికారాన్ని అందించడానికి ఉపయోగపడడం ప్రారంభమైన తర్వాత పార్టీల ఫిరాయింపులు ఉధృతమైనవనే సత్యాన్ని జీర్ణించుకోక తప్పదు. తమను ఎన్నికల్లో గెలిపించిన పార్టీల పట్ల, సిద్ధాంతాల పట్ల కృతజ్ఞత లేకుండా అధికారం కోసం కళ్ళు చెదిరే ప్యాకేజీల ఆకర్షణ వలలో పడి యధేచ్ఛగా పార్టీలు ఫిరాయిస్తూ తమని గెలిపించిన తల్లి లాంటి పార్టీని గేలిచేస్తూ తమ రాజకీయ పబ్బం గడుపుకుంటున్న వైనం అత్యంత దురదృష్టకరం. ఇలా రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వాలనే కూల్చు తూ రాజకీయ అస్థిరతను సృష్టిస్తున్నారనే 1985లో యూపీఏ ప్రభుత్వం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని జారీ చేసింది. మళ్లీ 2003లో దానిని సవరించినా చట్టాల్లో ఉన్న లొసుగులను ఉపయోగించుకొని పార్టీమారిన ఉదంతాలను చూస్తున్నాం. ఇటీవలే ఎనిమిది రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చివేసిన సంఘటనలతో రాజకీయ విలువలు అధఃపాతాళానికి చేరిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ చట్టాన్ని మరింత లోతుగా అధ్యయనం చేసి లొసుగులను సరిచేయాలనే వాదన క్రమేణా బలపడుతోంది. రాజీవ్‌గాంధీ ప్రభుత్వం పార్టీ ఫిరాయింపులను నియంత్రించే లక్ష్యంతో 1985లో 52వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగానికి 10వ షెడ్యూల్‌ను చేర్చి, దానిలో 'పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టా న్ని' వివరించింది. దేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించి, బలోపేతం చేయడమే ఈ చట్టం ప్రధాన ఉద్దేశం. ఆర్టికల్స్101, 102 190, 191ల్లో పార్టీ ఫిరాయిం పుల నిరోధక చట్టం గురించి పేర్కొన్నారు. కానీ పదో షెడ్యూలు ముసాయిదాలోని లొసుగులే ఫిరాయింపులకు తావిస్తున్నాయి. ముఖ్యంగా మూకుమ్మడి ఫిరాయింపులకు అవి అవకాశమిస్తున్నాయి. ఎవరైనా చట్టసభ సభ్యులు తమ పార్టీ సభ్యత్వాన్ని స్వచ్ఛందంగా వదులుకున్నా, లేదా పార్లమెంటు లోగాని, రాష్ట్రాల అసెంబ్లీలోగాని సొంత పార్టీ ఆదేశాలకు వ్యతిరేకంగా ఓటు వేసినప్పుడు పదో షెడ్యూలు ప్రకారం అనర్హత వేటు పడుతుంది. స్వతంత్ర ఎంపీలు లేదా ఎమ్మెల్యేలు ఎన్నికైన తరవాత ఏదైనా రాజకీయ పార్టీలో చేరితే అనర్హతకు గురవుతారు. కానీ- స్పీకర్, చైర్‌పర్సన్ దగ్గర అనర్హత వేటుకు సంబంధించిన పిటిషన్లు చాలాకాలం పెండింగ్‌లో ఉండిపోతున్నాయి. ఫిరా యింపుల నిరోధక చట్టంలో రెండు మినహాయింపులున్నాయి. రాజకీయ పార్టీలో చీలిక లకు సంబంధించినది ఒకటైతే, రెండోది పార్టీల విలీనానికి చెందినది. పార్టీలు, చట్టసభ సభ్యుల మధ్య సైద్ధాంతిక విభేదాలు తలెత్తినప్పుడు ఫిరాయింపుల వంటి మినహాయింపులను ఉపయోగించు కోవచ్చని ఈ చట్టంపై జరిగిన పార్లమెంటరీ చర్చలు స్పష్టంచేస్తున్నాయిఉద్దేశాలు మంచివే అయినా. ఇలాంటి మినహాయింపులను చా లామంది తమకు అనుకూలంగా వాడుకుంటున్నారు. అలా పదేపదే ఫిరాయింపులకు పాల్పడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను పడగొట్టడానికి ఉపయోగిస్తుండటంతో 2003లో చీలిక మినహాయిం పును తొలగించారు. విలీనానికి సంబంధించిన మినహాయింపు మాత్రం కొనసాగు తోంది. పదో షెడ్యూలు ప్రకారం... ఒకవేళ అభ్యర్థులు ఒకేసారి రెండు షరతులను నెరవేర్చగలిగితే అనర్హత వేటు నుంచి మినహా యింపు పొందవచ్చుఒకటి, చట్ట సభ్యుడి సొంత రాజకీయ పక్షం మరొక పార్టీలో విలీనమైనప్పుడు కాగా, రెండోది, విలీనానికి అంగీకరించిన లెజిస్లేచర్ పార్టీలోని మూ డింట రెండొంతుల మంది సమూహంలో సభ్యుడైనప్పుడు మినహాయింపు లభిస్తుంది.

# కేసీఆర్ ఆరోగ్యంగా ఉన్నారు

**తెలంగాణ రాష్ట్రంకు నిలువెత్తు తలమానికం కేసీఆర్**
**పార్టీ మారినం అని చెప్పుకోలేని ఎమ్మెల్యేలది ఒక బతుకేనా..**
**మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్**





**రాజేంద్రనగర్,డిసెంబర్21(సూర్యరేఖ)** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కేసీఆర్ ఆరోగ్యంగానే ఉన్నారని,ఆయన అనారోగ్యాన్ని కోరుకునే వారు అనారోగ్యానికి గురవుతారని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ అన్నారు.కేసీఆర్ రూపం తెలంగాణ రాష్ట్రంకు నిలువెత్తు తలమానికమని వివరించారు. తెలంగాణ భవన్ లో నిర్వహించిన కేసీఆర్ సమావేశానికి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి తరలివెళ్లారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ. రేవంత్ రెడ్డి కేసీఆర్ ఆరోగ్యంపై అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారని,71ఏళ్ల వయసులోనూ ఏకధాటిగా మూడు గంటల పాటు నిలబడి ప్రసంగించగల నాయకుడు కేసీఆర్ అని వ్యాఖ్యానించారు.కేసీఆర్ ఆరోగ్యం గురించి టెన్షన్ పెట్టుకుని రేవంత్ రెడ్డి అనారోగ్యానికి గురికావద్దని తెలిపారు.పిక్చర్ బహుత్ బాకీ హై రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రభంజనం సృష్టించబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.తాము పార్టీ మారలేదు,బీఆర్ఎస్ లోనే ఉన్నామంటున్న పార్టీ ఫిరాయించిన నంగనాచి ఎమ్మెల్యేలు కేసీఆర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి హాజరు కావాలి కదా అని ప్రశ్నించారు. పార్టీ మారినం అని చెప్పుకోలేని ఎమ్మెల్యేలది ఒక బతుకేనా అంటూ మండిపడ్డారు.ఒకవేళ స్పీకర్ చెప్పిందే నిజమైతే..వాళ్ళంతా మాతో మాటు ఉండాలే కదా,కాంగ్రెసోళ్లు ప్రజలను అమాయకులు అనుకుంటున్నారని,సమావేశంలో హాజరు కానీ ఈ ఐదుగురు ఫిరాయింపు ఎమ్మెల్యేలను పార్టీ నుండి బహిష్కరించి గవర్నర్ కు పంపి వారి పదవులు తొలగించాలని కోరారు. పచ్చని పంటకు పంచప్రాణం కేసీఆర్..భూమికి పట్టిన గ్రహణం రేవంత్ రెడ్డి అని వివరించారు. రెండు వ్యక్తిత్వాలు. రెండు భిన్న ధ్రువాలు..ఒకరు ప్రజలను తన వెంట నడిపించి గమ్యాన్ని ముద్దాడినవాడని మరొకరు ప్రజలను కష్టాల పాలు చేసి ఊరేగుతున్నవాడని వివరించారు. ఒకరు దండుగన్న సాగును పండుగగా మార్చి రైతును రాజును చేసి నిలిపిన వాడు కేసీఆర్ అని,మరొకరు సేద్యాన్ని కష్టసాధ్యంగా మార్చి రైతులను అరిగోస పెడుతున్నాడని వివరించారు. ఒకరు ప్రాజెక్టులు కట్టి తెలంగాణ నీటిగోస తీర్చిన జలదాత మరొకరు తాను ప్రాజెక్టులు కట్టకపోయినా పగలబట్టి ప్రాజెక్టులను పడావుపెట్టిన జలవిరోధి అని వ్యాఖ్యానించారు. ఒకరిది సంపద పెంచి నలుగురికీ పంచాలనే తపన,మరొకరిది చేతగాని,చేవలేని ఉచ్చిలి హుంకారమన్నారు. ఇప్పుడు తెలంగాణను నమ్ముకున్న కేసీఆర్ పాలనలో నుంచి తెలంగాణను తెగనమ్ముకునే పాలకుల భారీన పడిందన్నారు.తెలంగాణను ప్లాట్లుగా వేసి అమ్ముకోవాలని ఉరుకులాడే రియల్టర్ చేతిలోకి చిక్కుకుపోయిందని వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వైఫల్యాలను అడుగడుగున ఎండ కట్టడం జరిగిందన్నారు. సర్పంచ్ ఎన్నికలు షాకివ్వడంతో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలపై రేవంత్ రెడ్డి వెనకడుగు వేస్తున్నారన్నారు.ఇప్పుడు ఎన్నికలు పెడితే బీఆర్ఎస్ స్పీడ్‌కి బ్రేకులు వేయడం కష్టమనే భావనలో సర్కారు ఉందని,కనీసం ప్రచారం చేయకుండా బీఆర్ఎస్ గట్టి పోటీ ఇవ్వడంతో డిఫెన్స్‌లోకి వెళ్లిన రేవంత్ అని,75శాతం పంచాయతీలు గెలుస్తారనుకుంటే కేవలం 52శాతం గెలవడంతో మంత్రులు సైతం షాక్,ప్రజా వ్యతిరేకత లేదని నిరూపించుకోడానికి మీడియాలో ఫలితాలపై కాంగ్రెస్ కాకి లెక్కలని వివరించారు.42 శాతం బీసీ రిజర్వేషన్లను పేరుతో కనీసం ఆరు నెలలు ఎన్నికలను వాయిదా వేసే ప్లాన్ చేస్తున్నారన్నారు. తెలంగాణ సర్పంచ్ ఎన్నికలు చూసిన తరువాత 2028 తెలంగాణలో సీఎం కేసీఆర్ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముక్రం ఖాన్ సరికొండ దుర్గేష్ మాచర్ల చిరంజీవి సునీల్ మహేష్ నేత,రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సర్పంచ్ బాధ్యతల నేపథ్యంలో గ్రామ పంచాయతీ భవనాలకు రంగుల హంగు

**కొల్చారం,డిసెంబర్21(సూర్యరేఖ)** నేటి నుంచి బాధ్యతలు చేపట్టనున్న నూతన సర్పంచులు గ్రామాల్లో పరిపాలనా కదలిక మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం నుంచి నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు అధికారికంగా బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో గ్రామ పంచాయతీ వ్యవస్థలో చురుకుదనం కనిపిస్తోంది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ భవనాలకు కొత్తగా రంగులు వేయడం పరిసరాలను శుభ్రం చేయడం వంటి పనులు వేగంగాకొనసాగుతున్నాయి.

**-పరిపాలనకు ఆరంభ సంకేతంగా పంచాయతీ భవనాల సుందరీకరణ..**

సర్పంచ్ పదవి బాధ్యతలు చేపట్టే ముందు గ్రామ పంచాయతీ భవనాలు ఆకర్షణీయంగా కనిపించేలా రంగులు వేయడం,గోడల మరమ్మత్తులు చేయడం ద్వారా గ్రామ పాలనకు ఒక నూతన ఆరంభానికి సంకేతంగా భావిస్తున్నారు.ప్రజలకు ప్రత్యక్షంగా అందుబాటులో ఉండే ఈ భవనాలు గ్రామ పాలనకు ప్రతీకలుగా నిలుస్తున్న నేపథ్యంలో వాటి రూపురేఖలపై ప్రత్యేక దృష్టి సారించారు.

**- స్వచ్ఛత,అభివృద్ధి పట్ల సానుకూల సందేశం..**


పంచాయతీ భవనాలకు రంగులు వేయడం ద్వారా నూతన పాలకులు గ్రామాభివృద్ధి,స్వచ్ఛత, పారదర్శక పాలన పట్ల తమ సంకల్పాన్ని ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా గ్రామాల్లో పరిపాలన కేంద్రాలే అభివృద్ధికి అద్దం పడుతాయని స్థానికులు భావిస్తున్నారు.

**-అలంకరణకే పరిమితమా?.అభివృద్ధికి దిశ చూపే చర్యల అవసరం.?**

అయితే,ఈ సుందరీకరణ చర్యలు కేవలం అలంకరణకే పరిమితమవ్వకుండా,గ్రామ సమస్యల పరిష్కారం,మౌలిక వసతుల మెరుగుదల పారిశుధ్యం,త్రాగునీరు,రోడ్లు వంటి అంశాలపై దృష్టి సారిస్తేనే నిజమైన అభివృద్ధిగా భావించవచ్చని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. కొత్త సర్పంచులు బాధ్యతలు చేపట్టిన వెంటనే గ్రామ స్థాయి సమస్యలపై కార్యాచరణ రూపొందించాలని కోరుతున్నారు.

**-ప్రజల ఆశలు నూతన పాలనపై భారీ అంచనాలు.?**

నూతన సర్పంచులపై గ్రామ ప్రజలు పెద్దఎత్తున ఆశలు పెట్టుకున్నారు.పంచాయతీ భవనాలకు వేసిన రంగులు గ్రామ పాలనలో మార్పుకు ప్రతీకగా నిలవాలని,అది కేవలం గోడలకే కాకుండా గ్రామ అభివృద్ధికి కూడా కనిపించేలా ఉండాలని స్థానికులు అభిలషిస్తున్నారు.




**-గ్రామ స్వరాజ్యానికి తొలి అడుగు..**

మొత్తానికి,నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న సర్పంచుల నేపథ్యంలో గ్రామ పంచాయతీ భవనాలకు రంగులు వేయడం ఒక ప్రతీకాత్మక మార్పుగా చెప్పుకోవచ్చు.ఇది గ్రామ స్వరాజ్యం, సమగ్ర అభివృద్ధికి తొలి అడుగుగా మారాలంటే ప్రజల భాగస్వామ్యం,పారదర్శక పాలన,నిరంతర కృషి తప్పనిసరి అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది

# టీఎన్జీవో ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు సన్మానం

**నస్పూర్,డిసెంబర్21(సూర్యరేఖ)** గ్రామ పంచాయతీ ఎన్నికలు విజయవంతం అయిన సందర్భంగా టీఎన్జీవో ఆధ్వర్యంలో,సమీకృత జిల్లా కార్యాలయంలో శనివారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు ఘనంగా సన్మానించినారు.టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ...మంచిర్యాల జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను విజయవంతం చేయడంలో టీఎన్జీవో ఉద్యోగుల పాత్ర ఎంతో ఉందని,భవిష్యత్తులో వచ్చే ఎన్నికలను అందరూ సమిష్టి కృషితో విజయవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ...మంచిర్యాల జిల్లాలో ఎటువంటి ఎన్నికలు వచ్చినా టిఎన్జీవో సభ్యులు అందరూ కలిసికట్టుగా పనిచేస్తారని అన్నారు.మంచిర్యాల జిల్లా కార్పొరేషన్ ఐన సందర్భంగా ఉద్యోగులకు 17 శాతం హెచ్ఆర్ఏ ఇవ్వాలని,కలెక్టర్ ని కోరడం జరిగినది అని అన్నారు. ఈ కార్యక్రమాలలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్,కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు,ఉపాధ్యక్షులు



రాంకుమార్, తిరుపతి,నరేందర్,ఆర్గనైజ్ సెక్రెటరీ శ్రావణ్ కుమార్ ప్రచార కార్యదర్శి యూసుఫ్ సంయుక్త కార్యదర్శి సునీత,మంచిర్యాల జిల్లా యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్,సభ్యులు అజయ్,విజయ,శ్రీనివాసు, రజలింగు,తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ లో రాణిస్తున్న మోజెస్ పాల్ రెడ్డి



**రాజేంద్రనగర్,డిసెంబర్ 21(సూర్యరేఖ)** పిల్లలకు ఆసక్తి ఉన్న రంగాల్లో వారిని ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టించగలరు.ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ ఎందరో నిలుస్తున్నారు.కొందరూ క్రికెట్?పై ఉన్న మక్కువతో ఈ క్రీడనే కెరీర్?గా ఎంచుకుంటున్నారు. ఎంతోమంది క్రీడాకారులు వారి ఆటతీరుతో దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారు. ఈ మధ్య కాలంలో క్రికెట్?లో అబ్బాయిలు అదరగొడుతున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ కు చెందిన కె.మోజెస్ పాల్ రెడ్డి అండర్ 14 క్రికెట్ లో రాణిస్తున్నాడు.గౌతం మోడల్ స్కూల్ లో చదువుతున్న మోజెస్ పాల్ రెడ్డికి క్రికెట్ పట్ల ఆసక్తి ఉండగా,ఆయన తండ్రి రెవరెండ్ కె సుందర్ పాల్ ప్రోత్సహించి శిక్షణ ఇప్పిస్తున్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సహకారంతో పలు మ్యాచ్ లు ఆడిన మోజెస్ పాల్ రెడ్డి ఇటీవల ఆస్ట్రేలియాలో జరిగిన అండర్14క్రికెట్ పోటీలలో కూడా పాల్గొని ప్రతిభ కనబరిచారు.వారం రోజుల క్రితం ఘటకేసర్ లో జరిగిన అంతర్ రాష్ట్ర స్కూల్ క్రికెట్ పోటీలలో పాల్గొన్న మోజెస్ పాల్ రెడ్డి హర్యానా జట్టుపై 25పరుగులు ఇచ్చి5 వికెట్ లు తీశాడు.క్రికెట్ లో రాణిస్తున్న మోజెస్ పాల్ రెడ్డిని కుటుంబ సభ్యులు,స్నేహితులు అభినందనలతో ముంచెత్తారు.

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం చేసిన డాక్టర్ మోహన్ నాయక్..



**రామాయంపేట,డిసెంబర్21(సూర్యరేఖ)** రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామానికి చెందిన బండారి రాములు ఇటీవల కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు.వీరి కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించిన మాజీ సర్పంచ్ సిద్ధిరాములు నూతన సర్పంచ్ బక్కయ్యగారి యాదగిరి మరియు ఎల్లం ఇట్టి సమాచారాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ కు తెలియజేయగా అయన వెంటనే స్పందించి ఆ బాధిత కుటుంబానికి వెళ్లి కుటుంబ సభ్యులను కలిసి వారిని పరామర్శించి అయన గ్రామ పెద్దలతో కలిసి రాములు అంత్యక్రియల్లో పాల్గొని బాధిత కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ జీకి సతీష్ బిడ్ల జన్మదిన శుభాకాంక్షలు..



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్ 21(సూర్యరేఖ)** పార్లమెంటరీ వ్యవహారాలు,సాంస్కృతిక శాఖ సహాయ,న్యాయశాఖ మంత్రి,అఖిల్ భారతీయ సఫై మజదూర సంఘం సంరక్షకులు అర్జున్ రామ్ మేఘవాల్ జీ జన్మదినం పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ అనుబంధ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చ మాజీ అధికార ప్రతినిధి సతీష్ బిడ్ల మర్యాదపూర్వకంగా కలసి కోటి కోట్ శుభాకాంక్షలు తెలుపుతూ భారత మాతాకి జయ్ అని నినదించారు.ఈ సందర్భంగా సతీష్ బిడ్ల మాట్లాడుతూ...అర్జున్ రామ్ మేఘవాల్ 1982లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగం పొంది,బికనీర్ జిల్లా ఉద్యోగ్ కేంద్రంలో అసిస్టెంట్ డైరెక్టర్గా తొలి పోస్టింగ్ అందుకొని రాజస్థాన్లోని ఝుంఝును,ధౌల్పూర్ రాజ్సంవాద్ జైపూర్,అల్వార్,శ్రీగంగానగర్ జిల్లాలో జనరల్ మేనేజర్గా పని చేశాడన్నారు.అర్జున్ రామ్ రాజస్థాన్ కేడర్లో 1999 బ్యాచ్కి చెందిన ఐఏఎస్ అధికారిగా పదోన్నతి అందుకొని డిప్యూటీ సెక్రటరీ, టెక్నికల్ ఎడ్యుకేషన్ వంటి అనేక అడ్మినిస్ట్రేటివ్ పోస్టులో ప్రత్యేక కార్యదర్శి,ఉన్నత విద్య మేనేజింగ్ డైరెక్టర్,రాజస్థాన్ లఘు ఉద్యోగ్ నిగమ్ లిమిటెడ్ అదనపు కమిషనర్ గా,వాణిజ్య పన్నుశాఖ,జిల్లా కలెక్టర్,జిల్లా మేజిస్ట్రేట్ గా వివిధ హొదాల్లో పనిచేశాడు.ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లో చేరేందుకు ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ నుంచి 2009లో స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నాడని సతీష్ బిడ్ల తెలిపారు.

# ఉపాధి హామీ పథకం పేరును మార్చడంను ఉపసంహరించుకోవాలి

**గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చడం వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండదు..**

**కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం..**

**అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు సుర నరసయ్య**



**కామారెడ్డి,డిసెంబర్21(సూర్యరేఖ)** గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చడం వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండదని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు సుర నరసయ్య అన్నారు.అదివారం కామారెడ్డిలో ఏఐకెఎంఎస్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకం పేరును మార్చడంను ఉపసంహరించుకోవాలని విత్తన,విద్యుత్ సంస్కరణ బిల్లులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చడం వల్ల రైతు,కూలీలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని,నిజంగా ఉపాధి హామీ కూలీల పట్ల ప్రభుత్వానికి ప్రేమే ఉంటే వారికి పెరుగుతున్న ధరలకనుగుణంగా రోజుకు 6వందల రూపాయలను రోజూ కూలీ కొలతలతో సంబంధం లేకుండా కూలీ పెంచాలని అన్నారు. ఉపాధి హామీ పథకంలో125 రోజులు పెంచుతున్నామనే పేరుతో,అనేక కొర్రీలు పెట్టీ కూలీలను ఉపాధి హామీ పని నుండి దూరం చేయడానికి కుట్రలు చేస్తున్నాడని అన్నారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలలో రైతులకు నష్టకరమైన విద్యుత్ సంస్కరణలను తెచ్చి కరెంట్ మోటార్లకు మీటర్ లను బిగించే ప్రయత్నాలను ముమ్మరంగా చేస్తున్నాడని,అంతే కాదు నూతన విత్తన చట్టాన్ని తీసుకువస్తున్నాడని ఆరోపించారు.ఈ కార్యక్రమం లో ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్న అలీ.నాయకురాలు సుజాత. తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సోదరులకు సన్మానం..



**కామారెడ్డి,డిసెంబర్21(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజక వర్గం,రామారెడ్డి మండలం,పోసానిపేట గ్రామపంచాయతీలో పోటీ చేసి గెలుపొందిన వార్డు సభ్యులు మరియు ఉపసర్పంచిని పోసానిపేట మున్నూరుకాపు సదారు సంఘం అధ్యక్షులు గాంద్ర నరసింహులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.పంచాయతీ ఎన్నికల్లో పోసాని పేట గ్రామపంచాయతీలో 10 వార్డుల గాను ఆరు వార్డులు మున్నూరు కాపు సోదరీ సోదరీమణులు గెలుపొందిన విషయం తెలిసిందే..ఈ సందర్భంగా పోసానిపేట గ్రామపంచాయతీలో ఆరు వార్డులు మున్నూరు కాపు సోదరీ సోదరీమణులు గెలుపొందడంతో మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మున్నూరు కాపు సోదరులు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు. అనంతరం మున్నూరుకాపు ముద్దు బిడ్డలకు పోసానిపేట్ సదర్ సంఘం అధ్యక్షులు గంద్ర నర్సింలు అధ్యక్షాతన నూతనంగా ఎన్నుకోబడిన ఉపసర్పంచ్ గంద్ర అంజయ్య పటేల్,వార్డు సభ్యులు తాంకరి రాజేందర్ పటేల్,సుతారి సురేష్ పటేల్, బండి రూప-పోచయ్య పటేల్,గంద్ర శిరీష -నర్సింలు పటేల్,లను సన్మానించాడం జరిగింది.ఇట్టి సన్మాన కార్యక్రమంలో సదర్ సంఘం కార్యవర్గం,మున్నూరు కాపు కుల బంధావులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లోకానికి వెలుగును పంచడానికి యేసు క్రీస్తు జన్మించాడు

**ఆ వెలుగులో ప్రజలందరు నడుచుకోవాలి..**

**మన్నా చర్చ్ ఉమెన్స్ క్రిస్మస్ వేడుకలలో సిస్టర్ సీ హెచ్ ప్రభావతి..**







**రాజేంద్రనగర్,డిసెంబర్21(సూర్యరేఖ)** లోకానికి వెలుగును పంచడానికి కన్యమరియ గర్భమందు ఏసుక్రీస్తు జన్మించాడని రాజేంద్రనగర్ మన్నా ఫుల్ గాస్పెల్ చర్చ్ పాస్టరమ్మ సిస్టర్ సీహెచ్ ప్రభావతి అన్నారు.చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ అధ్యక్షతన ఆదివారం ఉమెన్స్ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు.పరిశుద్ధాత్మ ద్వారా కన్యమరియ గర్భమును ధరించి యేసయ్యకు జన్మనిచ్చిన విధానమును గురించి బైబిల్ లో తెలియచేసిన అనేక విషయాలను వివరించారు. దేవుని ఆజ్ఞలను నెరవేర్చుటలో ఎన్నో ఇబ్బందులు వచ్చినా ధైర్యంగా ఉండాలే అనే విషయాలపై అనేక ఉదాహరణలు ఇచ్చారు.క్రైస్తవ్యం అంటే ఆకలితో ఉన్న వారిని ఆదుకోవడం,బీదలను కటాక్షించి వారికి చేయూత నందించడం అన్నారు.దేవుని బిడ్డలైన వారు ద్రాక్ష తోటను పోలిన వారై ఉంటారని ఆయన కిష్టమైన వనంగా ఉండటానికి క్రైస్తవులైన వారు సిద్ధ పడి ఉండాలన్నారు.దేవుని వెలుగులో ప్రతి ఒక్కరూ నడచుకోవాలన్నారు. అప్పుడే నిజమైన క్రిస్మస్ జరుపుకున్న వారముగా ఉంటామన్నారు.దేవుని ఆజ్ఞలను పాటిస్తూ ముందుకు సాగాలన్నారు. ముందుగా సిస్టర్ ఝాన్సీ ప్రార్థనలు చేసారు. మహిళా సభ్యులందరు సంఘ సభ్యురాలు సిస్టర్ సుష్మిత ప్రశాంత్ నేతృత్వంలో క్రైస్తవ ఆధ్యాత్మిక గీతాలను ఆలపించారు.అనంతరం సిస్టర్ మాధవి డానియల్ ధ్యాన కీర్తనలు చదివి వినిపించారు. సిస్టర్ అనిత శ్రీనివాస్ సాక్ష్యం చెప్పి దేవుని మహిమ పరిచారు.వందన సమర్పణ సిస్టర్ అమృత సాయిలు చేశారు.అనంతరం మహిళా సభ్యులందరు చర్చ్ పాస్టర్ రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్,సిస్టర్ సీహెచ్ ప్రభావతిలతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు.

## సోమవారం నుండి యధావిధిగా ప్రజావాణి..

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**





**ఖమ్మం,డిసెంబర్21(సూర్యరేఖ)**ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చేపట్టే ప్రజావాణి కార్యక్రమాన్ని తిరిగి యధావిధిగా వచ్చే సోమవారం నుండి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున తిరిగి ఈ నెల22(సోమవారం) నుండి ప్రతి సోమవారం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అన్నారు.ప్రజలు తమ అర్జీలను సమర్పించి,ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## గుడిగండ్లగుట్టలో రాత్రికి బ్లాస్టింగ్, పగలు ట్రాక్టర్ల ద్వారా రాళ్లురవాణా..

**అటువైపు చూడని మైనింగ్ అధికారులు..**

**ప్రభుత్వం గుట్ట నుండి తీసిన కట్టుడు రాయి, బెండడి,విక్రయించి లబ్ధిపొందుతున్న ప్రైవేటు వ్యక్తి..**





**నారాయణపేట జిల్లాప్రతినిధి, డిసెంబర్21 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,మక్తల్ మండల పరిధిలోని గుడి గండ్ల గ్రామానికి సంబంధించి,167 వ,జాతీయ రహదారి పక్కన గల గుట్టలో రాత్రి వేళల్లో బ్లాస్టింగ్ చేయడం పగలు ట్రాక్టర్ల ద్వారా నూతన ఇళ్ల నిర్మాణానికి సరిపడే కట్టుడురాయి గోడ మధ్యలో వేసె బెండడి రాయినీ,ప్రజలకు వేళ సంఖ్యలో డబ్బులకు విక్రయిస్తూ ఓ ప్రైవేట్ వ్యక్తి లబ్ధి పొందు తున్నా సంబంధిత మైనింగ్ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదు.గుట్టను ఇప్పటికే 10శాతం బ్లాస్టింగ్ చేసి రాళ్ళను తొలగించిన సందర్భం నెలకొంది.ఈ సంఘటన జరిగి దాదాపు పది సంవత్సరాలు గడుస్తున్న ఆవ్యక్తి పై ఎటు వంటి చర్యలు చేపట్టడం లేదు.ఇది ఇలాగే కొనసాగితే,గుట్ట కాళీ అవ్వడం సత్యం.

## మళ్లీ మొదలైన అక్రమ రేషన్ దందా..

**ఎన్నికల కోడ్ ఉన్నందున,పక్షం రోజులు చాటున దాగి ఉన్న అక్రమార్కులు..**



**నారాయణపేట జిల్లాప్రతినిధి,డిసెంబర్ 21 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,మరికల్ మండలానికి అనుసంధానంగా ఉన్న వివిధ గ్రామాలలో మళ్లీ అక్రమరేషన్ కు పాల్పడుతున్న వ్యాపారస్తులు. గ్రామాలలో ప్రతి ఇల్లు తిరుగుతూ..లబ్ధిదారుల నుండి రేషన్ బియ్యం రూ.20లకు కిలో ప్రకారం కొనుగోలు చేస్తూ,ఆటోలో తరలించడం జరుగుతుంది.వీరిపై ఎన్ని సార్లు అధికారులు కేసులు పెట్టిన అక్రమదారులు చలిండం లేదు,లబ్ధిదారుల నుండి రేషన్ బియ్యం అక్రమంగా కొనుగోలు చేయకుండ ప్రభుత్వం ఏదైనా జటిలమైన శిక్ష రూపొందించాలని వివిధ గ్రామాల గ్రామస్తులు తెలిపారు.అదిగాక ప్రాజెక్టుల కింద ఉన్న గ్రామాలలో 10శాతమే ప్రజలు సన్న బియ్యం వాడుతున్నారని, మిగతా 90శాతం ప్రజలు విక్రయిస్తున్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే



**బెల్లంపల్లి,డిసెంబర్21(సూర్యరేఖ)** జూబ్లీహిల్స్ లోని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో బెల్లంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయంపై చర్చ జరిగింది. ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ సుమారు 85శాతం సర్పంచ్ స్థానాలను గెలుచుకోవడంపై ముఖ్యమంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు.గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందడం అభినందనీయమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.ఈ ఫలితాలు కాంగ్రెస్ పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు.ఇదే విధంగా ప్రజా సమస్యలపై ముందుకు సాగాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులే ఈ విజయానికి కారణమని తెలిపారు. ప్రజల మద్దతుకు కృతజ్ఞతలు తెలుపుతూ,గెలిచిన సర్పంచులతో కలిసి గ్రామాల అభివృద్ధికి నిరంతరం పని చేస్తామని చెప్పారు.

## నూతన పాలకవర్గాన్ని సన్మానించిన మున్నూరు సంఘం



**నిజాంపేట,డిసెంబర్21(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ఆదివారం నూతన గ్రామ సర్పంచ్ నాతి అంజమ్మ లక్ష్మా గౌడ్, నందిగామ సర్పంచ్ షేరి సప్న రమేష్,లను మున్నూరు కాపు సంఘ సభ్యుల ఆధ్వర్యంలో వారిని సన్మానించడం జరిగింది.స్థానిక ఎన్నికలలో సర్పంచ్ లు గా గెలుపొందిన వీరికి శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు జిల్లా సెక్రెటరీ దేశెట్టి లింగం, అధ్యక్షులు దేశెట్టి రాజు,కార్యదర్శి దేవయ్య శ్రీనివాస్ మల్లయ్య చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ లో వైన్ షాపు తొలగించాలని మహాధర్నా

వైన్ షాప్ వద్ద ఉద్రిక్తత...
రోడ్డెక్కిన కాలనీ మహిళలు,సంఘీభావం తెలిపిన ఐద్వా మహిళా సంఘం ప్రతినిధులు







**ఉప్పల్,డిసెంబర్21(సూర్యరేఖ)** ఉప్పల్ భగాయత్ లో ఏర్పాటు చేసిన బాలాజీ వైన్ షాపును తొలగించాలని కోరుతూ వైన్ షాపు వద్ద మహిళలు రోడ్డెక్కిన మహా ధర్నా చేపట్టారు. కాలనీ మహిళలకు మద్దతుగా మహిళా సంఘాలు కాలనీ వాసులు,బీజేపీ నాయకులు తెలంగాణ జాగృతి బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ప్రశాంతంగా ఉంటుందని ఉప్పల్ భగాయత్ లో నివాసాలు ఏర్పాటు చేసుకుంటే వైన్ షాప్ తో ప్రశాంత కరువైందని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు.ఉప్పల్ భగాయత్ లో 500 సంవత్సరాల చరిత్ర గల కాలభైరవ స్వామి ఉన్న ఆలయానికి సమీపంలో బాలాజీ వైన్ షాప్ ఏర్పాటును మహిళలు తీవ్రంగా ఖండిస్తున్నారు. భారీగా మహిళలు వైన్ షాప్ ను ముట్టడించారు. ఈ సందర్భంలో కొద్దిసేపు గందరగోళ పరిస్థితి నెలకొన్నాయి.భద్రత నడుమ పోలీసులు వైన్ షాప్ ను తాత్కాలికంగా మూయించారు.ఈ సందర్భంగా కాలనీ మహిళలు మాట్లాడుతూ... సుమారు నెల రోజులుగా వైన్ షాప్ పెట్టొద్దంటూ కాలనీ ప్రజలు తెలుపుతున్న అధికారులు నాయకులు ఎవరు పట్టింపులేకుండా వ్యవహరిస్తున్నారు.ఈ వైన్ షాప్ వెనుక ఎవరు ఉన్న ఊరుకోను అవసరమైతే నిరవహిక దీక్షలు చేపడుతారు. ఇంట్లో నుండి పిల్లలు బయటకు రావాలంటే బయపడుతున్నారు.వైన్ షాప్ వద్ద మద్యంకొని కాలనీలలో త్రాగి భయాందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు.తక్షణమే వైన్ షాపును ఇక్కడి నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.ధర్నా చేసిన మహిళలు ధర్నా వివరింపగానే యధావిధిగా వైన్ షాప్ తెరిచి విక్రయాలు కొనసాగించారు.

# రూ.1.79 ఓట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**చిల్కానగర్ డివిజన్ కి నిధుల వరద..**
**ఎమ్మెల్యే బండారి కార్పొరేటర్ బన్నాల**
**ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే,కార్పొరేటర్**

**ఉప్పల్,డిసెంబర్21(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలు బస్తీల్లో రూ.1 కోటి 79 లక్షలతో అభివృద్ధి పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి,చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు.సాయిరాం నగర్ బ్యాంక్ కాలనీలో రూ.96 లక్షలతో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ నిర్మాణానికి,బీరప్పగడ్డలోనీ సౌత్ ప్రశాంత్ నగర్ మరియు బొమ్మల బస్తీలో 10.50 లక్షల వ్యయంతో సిసి రోడ్డుకు,బీరప్పగడ్డ అక్రమ్ ఇంటి ఎదురుగా 19.50 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు,స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ కు,కుమ్మరి కుంట లో రూ.24లక్షలతో స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులకు,చిల్కానగర్ శివాలయం పక్కన వీధిలో రూ.29లక్షలతో సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... చిల్కానగర్ డివిజన్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని దశలవారీగా తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్లో ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ప్రాంతాలవారీగా అందరికీ సమన్యాయం చేస్తూ చిల్కానగర్ డివిజన్లో నిధుల తీసుకు వస్తున్నామని,చిల్కానగర్ అంటేనే అభివృద్ధి అంటేనే చిలుకానగర్ అనే విధంగా చిల్కానగర్ డివిజన్ ని అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని,ఇప్పటికీ సుమారు రూ.110 కోట్లతో చిల్కానగర్ డివిజన్ అభివృద్ధి చేశామని తెలిపారు.కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు,వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు,కమిటీ సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్ఫూర్తి కుటుంబం (తెలంగాణా)ట్రస్ట్ 4వ వార్షికోత్సవం సందర్భంగా ఉచిత వైద్యశిబిరం

**ఉప్పల్,డిసెంబర్21(సూర్యరేఖ)** ఆధ్యాత్మిక విశ్వగురువు,దిసైంటిఫిక్ సెయింట్ శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి ఆశీస్సులతో ఏర్పడిన స్ఫూర్తి కుటుంబం (తెలంగాణ)ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతోంది. అందులో భాగంగా స్ఫూర్తి కుటుంబం ట్రస్ట్ 4వ వార్షోత్సవం సందర్భంగా "వైద్యస్ఫూర్తి" పేరుతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ ఆళ్ళ రాజేష్ తెలిపారు. రామాంతపూర్లోని రాంశంకర్ నగర్ లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ శాఖల వైద్య నిపుణలు హెల్త్ క్యాంప్ లో పాల్గొని ఉదయం 9.30 గంటలనుంచి 12.30గంటల వరకు ఉచిత వైద్య సేవలు అందించారు.హైదరాబాద్ రెవెన్యూ డివిజన్ అడిషనల్ కలెక్టర్ జిమ ముకుంద రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి వైద్య స్ఫూర్తి మెడికల్ క్యాంపును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కరోనా సమయంలో ఆరోగ్యపరంగా మనందరం పడిన ఇబ్బందులను గుర్తుంచుకొని..ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలని,ఆసన, ప్రాణాయామం ధ్యానం నేర్చుకుంటే ఆరోగ్యపరంగా దీర్ఘకాలికంగా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని గురువు నొక్కి చెప్పేవారని అన్నారు.మెడికల్



క్యాంపులు సమాజ సేవా కార్యక్రమాలు యోగ శిక్షణ అందిస్తూ లక్షలాదిమంది జీవితాలలో వెలుగులు ప్రసరింపజేసిన గురువులు అని పేర్కొన్నారు.ఈ వైద్య శిబిరంలో సాధారణ ఆరోగ్య సమస్యలకు డా. జి.సురేందర్ రెడ్డి,స్త్రీల ఆరోగ్య సమస్యలకు డా. నాగేశ్వరిరావు,పిల్లల ఆరోగ్య సమస్యలకు డా. భగీరథ డా.నరేందర్ రెడ్డి,చర్మవ్యాధి సమస్యలకు డా.ఎమ్ మేఘన, డా.పి.విమల డా.వి. సాయిసంతోష్ ఊపిరితిత్తులకు డా.ఎమ్. రాంశంకర్ ఎముకలు,తదితర డాక్టర్లు పాల్గొని వారి అమూల్యమైన వైద్య సేవలను ఉచితంగా అందించారు. బీపీ, షుగర్,కంటి,రక్త పరీక్షలు కూడా ఉచితంగా చేశారు.వైద్య పరీక్షలు, మందుల పంపిణీతో పాటు రోగ నివారణకు ఆరోగ్య రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై కూడా అవగాహన కల్పించారు. గురువు దివ్య ఆశీస్సులతో శరీర రోగ నివారణ శక్తిని పెంపొందించుకోవటానికి మానసిక సమస్యల నుంచి ఉపశమనం పొందటానికి గురుదేవుల ప్రసాదిత ఆసన, ప్రాణాయామ,ధ్యాన ఆవశ్యకతను ,విధానాన్ని తెలియజేశారు.

## శ్రీఅయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజలో మిత్ర కృష్ణ ప్రత్యేక పూజలు..



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్ 21(సూర్యరేఖ)** కార్వాన్,తాలగడ్డ హనుమాన్ దేవాలయం వెనుక గల దాదవాడి జైన్ మందిర్ లోని పూజా స్థలములో స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీవిశ్వావసు నామ సం?ర పుష్య శుద్ధ పాడ్యమి ఆదివారం ఉదయం గం.9-30 ని.ల నుండి శ్రీఅయిందాల జ్ఞానేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీఅయ్యప్ప స్వామి18వ మహా పడిపూజ శ్రీభవని శంకర్ శర్మ పంతులు చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు.అయిందాల అభిలాశ్వర్ గురుస్వామి18వ పడి జరుగగా ఆహ్వానితులు అయిందాల రాకేశ్వర్ ఆహ్వానమ్ మేరకు ఈ మహాపడి పూజ కార్యక్రమములో ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రముఖ సంఘ సేవకులు,ఉమ్మడి రాష్ట్ర ఎస్సి సేల్ మాజీ చైర్మన్,కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయిందాల కృష(మిత్రకృష) పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అన్నదాన ప్రభువులు అయిందాల జ్జనేశ్వర్,అయిందాల రాజేశ్వరి,అయిందాల శాంతివర్ధన్ మహా అన్నదాన,ప్రసాదం వితరణ గావించారు.ఈ పూజ కార్యక్రమంలో గురుస్వాములు శ్రీరామ్ పాండు ప్రీతమ్ సింగ్,ఎ.వంశీ బాబు,గద స్వామి ఎ.శంకర్,కన్నె స్వామి డి.విక్కి, ఎమ్.ఆనంద్ కుమార్,గంట స్వామి సుదీర్ సింగ్,పేరాట్ సింగ్,లు తదితరులు పాల్గొనగా మా సరస్వతి భజన మండలి టీమ్ సూర్త అర్జున్ భక్తి,శ్రద్ధలతో భజన కార్యక్రమాలు నిర్వహించారు.

## మహాత్మా గాంధీ పేరును తొలగిస్తే ఉద్యమిస్తాం

**ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు**



**ఖమ్మం,డిసెంబర్21(సూర్య రేఖ) :** గ్రామీణ ఉపాధి హామీ పేరులో మహాత్మా గాంధీ పేరును కొనసాగించాలని ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు అన్నారు.కల్లూరు మండలంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతూ..గత కొన్ని సంవత్సరాలుగా ఉంటున్న ఆ పేరును ఎందుకు తొలగించి పేరు మార్చాలని,ఆ పేరును యధావిధిగా ఉంచనిచో తప్పనిసరిగా దేశవ్యాప్తంగా దశలవారిగా ఆందోళనలు చేపడతామని ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు అన్నారు.ఇది కావాలని బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నిందని అని పేర్కొన్నారు. మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పసుమర్తి రాంబాబు,ఆలయ కమిటీ చైర్మన్ ధారా రంగా,సముద్రాల పుల్లారావు,జిల్లా లైన్స్ క్లబ్ అధ్యక్షులు చలువాది నగేష్, మండల ఆర్యవైశ్య అధ్యక్షులు అనుమోలు శ్రీనివాసరావు,సిద్ధంశెట్టి మధు,చారుగుండ్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నాడు ప్రైవేట్ హాస్పిటల్ లో నర్స్..

**నేడు గ్రామపంచాయతీ పాలకమండలి సభ్యురాలు**



**ఖమ్మం,డిసెంబర్21(సూర్య రేఖ) :** కల్లూరు మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామపంచాయతీ ఇటీవల జరిగిన ఎన్నికలలో 8 వ వార్డు ఎస్సీ రిజర్వేషన్ అవటంతో గ్రామ ప్రజల సహకారంతో మాగంటి నాగబేబీ నామినేషన్ దాఖలు చేసి 19 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.నిరుపేద కుటుంబంలో పుట్టిన నాగబేబీ తన కుటుంబ ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక ప్రైవేట్ హాస్పిటల్లో నర్సుగా జాయిన్ అయి కుటుంబంను పోషించటం జరుగుతుంది.తన భర్త రాజశేఖర్ అదే గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికునిగా విధులు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు.వారు ఇరువురు నిత్యం ప్రజాసేవలో ఉంటూ ప్రజలకు సేవలు అందిస్తున్నారు.వారి విజయానికి గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# నాడు పిండిమరమిల్లుతో జీవనోపాధి

నేడు తెల్లగవారం సర్పంచ్ గా ప్రమాణం





**ఖమ్మం,డిసెంబర్21(సూర్య రేఖ) :** కల్లూరు మండలం తెల్లగవరం గ్రామపంచాయతీలో ఇటీవల జరిగిన ఎన్నికలలో యల్లమందల విజయలక్ష్మికి సర్పంచ్ పదవి వరించింది.నిరుపేద కుటుంబంలో జన్మించి పిండి కారం మిల్లుతో జీవనం సాగిస్తున్న విజయలక్ష్మికి గ్రామస్తుల సహకారంతో ఇండిపెండెంట్ అభ్యర్థిగా సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేయడం జరిగిందన్నారు.ఈనాటి రాజకీయాలలో ఆర్థిక స్తోమత కలిగిన వారే విజయం సాధిస్తున్న రోజుల్లో మా గ్రామ ప్రజలు మాపై ఉంచిన సహకారంతో 49 ఓట్ల మెజార్టీతో సర్పంచ్ అభ్యర్థిగా విజయం సాధించడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనను ఈ స్థాయికి తీసుకువచ్చిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గ్రామ అభివృద్ధికి తాను ఎంతో కృషి చేస్తానని,తనపై గ్రామ ప్రజలు ఉంచిన నమ్మకంతో గ్రామాన్ని జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో అభివృద్ధి చేస్తానని తెలియజేశారు. తనకు సహకరించిన మాచినేని చంద్రశేఖర రావు,బొబ్బల శ్రీనివాసరావు నారాయణరావు యల్లమందల శ్రీనివాసరావులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# 'బ్రైడ్స్ ఆఫ్ ఇండియా'15వ ఎడిషన్ ప్రచారాన్ని ఘనంగా ఆవిష్కరించిన మలబార్ గోల్డ్

**ఉప్పల్,డిసెంబర్21(సూర్యరేఖ)** విభిన్నమైన భారతదేశ వివాహ వారసత్వాన్ని వేడుక చేసుకుంటూ,'బ్రైడ్స్ ఆఫ్ ఇండియా'15వ ఎడిషన్ ప్రచారాన్ని మలబార్ గోల్డ్ డైమండ్స్ హబ్సిగూడ షోరూం ఘనంగా ఆవిష్కరించారు.భారత దేశంలోని ప్రతి వధువు,తన భావోద్వేగాల ప్రపంచంలో విహరిస్తూ ఉంటుంది.ఆమె చూస్తూ పెరిగిన ఆచారాలు,ఆమె చుట్టు ఉన్న సంస్కృతి ,ఆమె మదిలో నిక్షిప్తమైన జ్ఞాపకాలు,ఆమె జీవితంలోని అత్యంత ముఖ్యమైన రోజులలో ఆమె గుర్తింపులో కీలక పాత్ర పోషించే ఆభరణాలు. ప్రపంచంలో అతిపెద్ద బంగారు మరియు వజ్రాభరణాల రిటైల్ వ్యాపార సంస్థల్లో ఒకటిగా ప్రఖ్యాతిగాంచిన మలబార్ గోల్డ్ డైమండ్స్ భారతదేశం యొక్కగొప్ప సాంస్కృతిక వైభవంలో వివాహాభరణాల ప్రాముఖ్యతను ఎప్పటి నుండో అర్థం చేసుకుంటు ఉన్నది.ప్రతి వధువు సంప్రదాయాన్ని గౌరవిస్తూ, స్వఛతే,నిష్ట,నైపుణ్యం కలబోసి,ఎంతో శ్రద్ధగా ఎంపిక చేసిన,ప్రత్యేక డిజైన్లతో రూపొందించిన వివాహాభరణాలను అందిస్తుంది.మలబార్ గోల్డ్ డైమండ్స్.దేశంలోని అన్ని ప్రాంతల వధువుల యొక్క ప్రత్యేక సంప్రదాయాలను గౌరవించేలా,అత్యంత నైపుణ్యంతో సాటిలేని ఆభరణాలను తీర్చిదిద్దడంలో అపూర్వమైన వారసత్వాన్ని సృష్టించింది.మలబార్ గోల్డ్ డైమండ్స్ ఒక ప్రధాన మైలురాయిని నమోదు చేస్తూ,అత్యంత ప్రతిష్టాత్మకమైన 'బ్రైడ్స్ ఆఫ్ ఇండియా'15వ ఎడిషన్ ప్రచారాన్ని మలబార్ గోల్డ్ డైమండ్స్ ఆవిష్కరించింది.భారతదేశంలో ఎంతో పెద్దదైన మరియు దేశ వ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురు చూసే బ్రైడల్ ప్రాపర్టీల్లో ఇదొకటి.ఈ ఏడాది ఈ ఎడిషన్లో మొత్తం 22మంది వధువులు,10 మంది ప్రముఖులు-ఎన్టీఆర్,కార్తి,ఆలియా భట్,కరీనా కపూర్ ఖాన్,అనిల్ కపూర్,శ్రీనిధి శెట్టి,రుక్మిణి మైత్ర, సబ్యసాచి మిశ్రా,ప్రార్థన బెహేరే,మనసి పరేఖ్ పాల్గొనడంతో ఈ ప్రచారం స్థాయి,వైవిధ్యం మరియు భావోద్వేగ గాఢత ప్రతిబింబిస్తాయి. మలబార్ గోల్డ్ డైమండ్స్ హబ్సిగూడ షోరూం ప్రతిష్టాత్మకమైన అఫ్ ఇండియా షోను అదుతేమైన బంగారం,రత్నాలు వజ్రాభరణాల ప్రత్యేకమైన కలెక్షన్లతో డిసెంబర్ 21, 2025 నుండి జనవరి 18,2026 వరకు నిర్వహిస్తుంది. ఈ ప్రదర్శన సందర్భంగా,కస్టమర్ల కోసం ప్రేత్యేక ఆఫర్లను ప్రకటించించారు.అన్ని బంగారం,అన్కట్ మరియు రత్నాల ఆభరణాల తరుగు చార్జీలపై 30 శాతం వరకు మరియు వజ్రాల విలువపై 30 శాతం వరకు తగ్గింపు ఆఫర్లు జనవరి 18,2026



వరకు చెల్లుబాటు అవుతుంది.బ్రైడ్స్ ఆఫ్ ఇండియా15వ ఎడిషన్ ప్రాధాన్యతను గురించి అడిగినప్పుడు,మలబార్ గోల్డ్ డైమండ్స్ చైర్మన్ ఎం.పి.అహమ్మద్ ఇలా అన్నారు."ప్రతి ఏడాది 'బ్రైడ్స్ ఆఫ్ ఇండియా'మన దేశంలోని వధువులకు ఒక నివాళిగా భావిస్తాము ఈ 15వ ఎడిషన్ మా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తోంది.వధువులు తమ సంప్రదాయాలను గౌరవిస్తూనే,వాటికి తమ స్వీయ వ్యక్తీకరణలను ఎలా జోడిస్తారో ఇప్పుడు బలంగా చెప్పాము.ఆ సంప్రదాయాల లోతును,ఆమెను నిర్వచించే జ్ఞాపకాలను ఆచారాలను,బంధాలను సంబరంగా ప్రదర్శిస్తుంది.పారదర్శకత,నాణ్యత హామీ పట్ల మలబార్ ఎప్పటికీ కట్టుబడి ఉంటుంది ప్రత్యేకమైన మరియు నమ్మకమైన ఆభరణాలను ఎంచుకోవడంలో ప్రతి కుటుంబం విశ్వాసంతో ఉండాలని మేము కోరుకుంటున్నాం..

# పలు వార్డుల్లో వీధిలైటు లేక అంధకారం

స్థానిక ఎన్నికల ముందు వారి ఇష్టా రాజ్యంగా కొన్నివీధుల్లో వీధిలైట్లు అమర్చారు..
గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు కిరాయి ఉన్నచోట వీధిలైట్లు వేశారు..
ఏడో వవార్డులో వీధిలైట్లు వెయ్యాలని పంచాయతీ కార్యదర్శిని అడిగిన ప్రయోజనం లేదు..
గత ఆరునెలల క్రితం సొంత డబ్బుతో వేసుకున్న వెలుతురు లేని వీధి లైటు మాత్రమే ఉంది..
వీధిలైట్లు వేయడానికి నిర్లక్ష్యం చేస్తున్న పంచాయితీ అధికారులు..







**నారాయణపేట జిల్లాప్రతినిధి,డిసెంబర్21 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,మరికల్ మండల కేంద్రంలో పలు వాడల్లో వీధిలైట్లు లేక అంధకారంగా ఉంది. స్థానిక ఎన్నికల ముందు వారి ఇష్టరాజ్యంగా కొన్ని వీధుల్లో వీధిలైట్లు అమర్చారు.మరికొన్ని వాడల్లో వీధిలైట్లు అమర్చకుండా,గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు ఎక్కడై తే కిరాయికి ఉన్నారో అక్కడ నూతనంగా వీధిలైట్లు అమర్చడం జరిగింది. స్వార్థంతో వీధిలైట్లు అమరుస్తున్నారు.ముఖ్యంగా ఏడవ వార్డులో వీధిలైట్లు వెయ్యాలని పంచాయతీ కార్యదర్శిని అడిగిన ప్రయోజనం లేకపోయింది. గత ఆరు నెలల క్రితం సొంత డబ్బుతో వీధిలైటు వేసు కోవాల్సి వచ్చిందని గ్రామస్తుడు తెలిపారు.గ్రామంలో వీధిలైట్లు వెయ్యడానికి పంచాయతి అధికారులు నిర్లక్ష్యం వీడాలని అన్నారు.గ్రామాలలో వీధిలైట్ల విషయంలో జిల్లా అధికారులు స్పందించి పరిశీలించ గలరని గ్రామస్తులు తెలిపారు. ఏడవ వార్డులో ప్రజలకు వాడుకోవడానికి ఉన్న నీటి ట్యాంకు నీళ్లు సప్లై కాకుండా ఏకంగా పైపును గ్రామపం చాయతీ వారు తొలగించడం జరిగింది. గ్రామపంచాయతీ అధికారులు గ్రామాలలో సర్పంచులు పదవిలో లేనందున ఆటవిడుపుగా మారింది.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో ఎల్ఓసి అందజేసిన బీఆర్ఎస్ నేతలు



**ఉప్పల్,డిసెంబర్ 21(సూర్యరేఖ)** ఉప్పల్ డివిజన్ సాయిరాంకాలనీకి చెందిన భాగ్యమ్మకి తీవ్ర అనారోగ్య సమస్యతో ఎమ్మెల్యే లక్ష్మా రెడ్డిను కలిశారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఎల్ఓసిని మంజూరు చేయించారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆదివారం ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆకుల మహేందర్ రూ.2 లక్షలు ఎల్ఓసిని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జెట్టా కిషోర్ కుమార్,కడిగే శేఖర్,ఏమండ్ల రాంరెడ్డి,బందారం రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేటలో ముమ్మరంగా వాహనాల తనిఖీ..




**నిజాంపేట,డిసెంబర్21(సూర్యరేఖ)** మండల కేంద్రంలో ఆదివారం ఎస్సై రాజేష్ ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు.అలాగే ప్రతి ఒక వాహనదారుడు లైసెన్స్,ఆర్ సి ఇన్సూరెన్స్,కలిగి ఉండాలని హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలని వాహనదారులకు సూచించారు.పెండింగ్ చాలన్ ఉన్నట్లయితే తప్పకుండా ప్రభుత్వానికి చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ హరీష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక ఉపాధ్యక్షులు ప్యాట మురళీకృష జన్మదిన వేడుకలు



**ఉప్పల్,డిసెంబర్21(సూర్యరేఖ)** రామంతపూర్ ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక, రామంతపూర్,హబ్సిగూడ ఉపాధ్యక్షుడు ప్యాట మురళికృష 57వ జన్మదినం సందర్భంగా ఆదివారం రామంతపూర్ ముదిరాజ్ సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కొంపల్లి ఉపేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ...మురళికృష? కాంగ్రెస్ లో ఉన్నతమైన పదవులు వరించాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని మనసూర్తిగా కుల దేవత అయిన పెద్దమ్మ తల్లి ప్రార్థిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పీసరి శంకర్, అడ్వైజర్ జి.సురేష్,బి స్వామి ఉపాధ్యక్షుడు కే. చంద్రకాంత్,డి.రాజు పాల్,జనరల్ సెక్రటరీ కే.లింగం, సెక్రెటరీ జిప్రవీణ్,ట్రెజరర్ కే.మనోజ్ కుమార్, మీడియా సెల్ కే.దినేష్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఒకే వేదికపై కలిసిన పూర్వ విద్యార్థులు..



**నిజాంపేట,డిసెంబర్21(సూర్యరేఖ)** మండల కేంద్రంలో ఆదివారం 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం సందడిగా సాగింది.ఎనిమిది నెలల కాలంలోనే వీరంతా రెండోసారి కలవడం విశేషం.సింగపూర్‌లో ఉంటున్న మిత్రురాలు రావడంతో మిత్రులంతా మరోసారి ఒకచోట చేరి ఆత్మీయంగా గడిపారు. చిన్ననాటి ముచ్చట్లు,పాఠశాల రోజులను గుర్తుచేసుకుంటూ జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.ఈ సందర్భంగా మిత్రుల మధ్య అనుబంధాన్ని చాటేలా కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు..

# బెల్లంపల్లి గురుకులంలో రోబోటిక్స్ శిక్షణ కార్యక్రమం






**బెల్లంపల్లి,డిసెంబర్21(సూర్యరేఖ)** బెల్లంపల్లిలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో శనివారం పి.ఎం.శ్రీ కార్యక్రమంలో భాగంగా సోహేన్ అకాడమీ ఆధ్వర్యంలో రోబోటిక్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందరరేగా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడమే లక్ష్యంగా 21 రకాల ప్రయోగాలను ప్రదర్శించి వివరించారు.శిక్షణ అనంతరం ఇప్పటికే ప్రాథమిక పరిజ్ఞానం కలిగి ఉండి,ఈ కార్యక్రమం ద్వారా మరింత నైపుణ్యం సాధించిన విద్యార్థుల నుంచి వివిధ విభాగాల్లో 22 మందిని పరీక్షించి ఎంపిక చేశారు.ఎంపికైన విద్యార్థులు హైదరాబాద్‌లో జరిగే శిక్షణకు హాజరై వచ్చిన తర్వాత పాఠశాల కంప్యూటర్ ల్యాబ్‌లో ఇతర విద్యార్థులకు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని పాఠశాల ప్రిన్సిపాల్ ఆఖడి విజయ్ సాగర్ తెలిపారు.ఈ సందరరేగా రాష్ట్ర స్థాయి శిక్షణకు ఎంపికైన కెప్టెన్ రిషేంద్ర వర్మ,వైస్ కెప్టెన్ కర్రె సనత్ కుమార్,టీంలీడర్ పూదరి రితీశ్‌లను అభినందించి బ్యాడ్జీలు తదితర పరికరాలు అందజేశారు.కార్యక్రమంలో సోహేన్ అకాడమీ బృంద సభ్యులు, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గోపి సీనియర్ ఉపాధ్యాయులు కొండల్ రావు దశరథం,పాఠశాల విద్య కమిటీ చెర్మెన్ రాజేశ్వర్ సభ్యులు భూపెల్లి మల్లేష్,ఉపాధ్యాయులు కమలాకర్ శ్రీకాంత్, మల్లికార్జున్,గణపతి ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి పూజలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,డిసెంబర్21(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ నరసింహనగర్ కాలనీలో విక్రమాదిత్య స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహాపడి పూజ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ముఖ్యతిధిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... అయ్యప్పస్వామి కటాక్షం అందరి మీద ఉండాలని ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కప్పర సాయిగౌడ్, ఎస్.వి.కిట్టు,టిల్లు ముదిరాజ్,వల్లపు శ్రీకాంత్ యాదవ్,జానీచారి,లడ్డు,ఫిరోజ్ ఖాన్,ప్రభు,హరీష్, వినీష్ యాదవ్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరు తొలగింపు పట్ల కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసనలో పాల్గొన్న మందముల పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,డిసెంబర్21(సూర్యరేఖ)** దేశ ప్రజల హక్కైన జాతీయ ఉపాధి హామీ పథకం నుంచి మహాత్మాగాంధీ పేరు తొలగించే అప్రజాస్వామిక నిర?యంను తీవ్రంగా ఖండిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ గౌడ్ పిలుపుమేరకు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో మేడ్చల్ ఎంఆర్ఓ కార్యాలయం పక్కన మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ... మహాత్మాగాంధీ పేరు తొలగించడం అంటే దేశ మనసులోంచి గాంధీ సిద్ధాంతాలను చెరపాలన్న ప్రయత్నమేనని,అంతేకాక,కోట్లాది కార్మికులకు ఆర్థిక భరోసానిచ్చే ఈ పథకాన్ని బలహీనపరిచే కుట్ర ఇది అని పేర్కొన్నారు.పేదలకు ఉపాధి కల్పించే పథకాన్ని నిధుల కోతలతో తూట్లు పొడుస్తూ,చివరకు గాంధీ పేరుని తొలగించడం బీజేపీ ప్రభుత్వ అసలు స్వరూపమని ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విలువలను కాపాడటానికి మేము నిరంతరం పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ మాజీ ఏమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,కోలన్ హనుమంత్ రెడ్డి,నర్సరెడ్డి బూపతిరెడ్డి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త అంజి రెడ్డి ,సీతరామ్ రెడ్డి,పత్తి కుమార్,మల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు కపర సాయిగౌడ్,ఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్, రామంతపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్,గరికె సుధాకర్ అజిత్ పెద్ది శీను,నెమలి అనిల్,ఎస్వి కిట్టు, శ్రీకాంత్ రెడ్డి లింగం పాకాల రాజు, అల్లూరయ్య నరసింహ సింగం కిరణ్,రాములు, గోపాల్ యాదవ్ హరిలాల్ మహేష్ యాదవ్,జావేద్, శ్రీకాంత్ రెడ్డి,ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు కిషోర్, మల్లికార్జున్ రాజేష్,ప్రశాంత్ గౌడ్,సచిన్,షాగా శ్రీధర్, అశోక్,శంకర్,గౌతం,కిరణ్,ఫిరోజ్, బాలరాజు ప్రభు, హరీష్,మతాల బాలరాజు కే.రాజేష్ శ్రీనివాస్, ఆనంద్,రఘు,సాయి కిరణ్ సీనియర్ నాయకులు, వందలాది కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు..

గ్రామ సర్పంచ్ పాలకవర్గాన్ని సన్మానించిన పాస్టర్..



**నిజాంపేట,డిసెంబర్21(సూర్యరేఖ)** మండల పరిధిలోని నందిగామ గ్రామంలోని క్రీస్తు సహవాసము చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఆదివారం వైభవంగా నిర్వహించారు.ఈ సందరరేగా సంఘ కాపరి బిషప్ డాక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఇతర పాస్టర్ల మరియు సంఘ పెద్దలతో క్రిస్మస్ ఆటపాటలతో జరుపుకున్నారు.సంఘంలోని పేద పిల్లలకు భర్తలను కోల్పోయిన స్త్రీలకు బట్టలను బహుమతులుగా అందించి రేషన్ బియ్యాన్ని అందించారు.అనంతరం నూతనంగా ఎన్నికైన నందిగామ గ్రామ సర్పంచ్ ఆకులషేరి సప్న రమేష్,ఉపసర్పంచ్ ఎడ్ల అంజిరెడ్డి,వార్డు మెంబర్ లద్ధ స్వామి,లను శాలువా పూలమాలలు వేసి సన్మానించారు,ఈ సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ...నాకు కులమత బేధము లేదు, అందరూ సమానమే అన్ని మతాల వారిని గౌరవిస్తాను నన్ను సర్పంచ్ గా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదములు గ్రామాభివృద్ధి కోసం సహకరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆకుల గంగాధర్,వెంకట్,సుధాకర్,బాబు,రమేష్,ప్రశాంత్, ప్రభాకర్,మాజీ సర్పంచ్ ప్రీతి రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఆకేనపల్లి ఉపసర్పంచ్‌గా తోట రవి గెలుపు

అనుభవ వైద్యులు సత్కారం..



**బెల్లంపల్లి,డిసెంబర్ 21(సూర్యరేఖ)** బెల్లంపల్లి ఆకేనపల్లి గ్రామానికి ఆనందసమయం తోట రవి ఆకేనపల్లి ఉపసర్పంచ్‌గా గెలిచారు.ఈ సందరరేగా బెల్లంపల్లి మండల గ్రామీణ అనుభవ వైద్యులు ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.సత్కార కార్యక్రమంలో వైద్యులు,స్థానికులు,గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.తోట రవికి భవిష్యత్తులో గ్రామాభివృద్ధి పనుల్లో మరింత విజయం సాధించాలని,ప్రజల కోసం నిష్ఠతో పనిచేయాలని ఆకాంక్షించారు.వైద్యులు మాట్లాడుతూ..."మన గ్రామానికి సేవ భావం కలిగిన నాయకుడిని ఎంచుకున్నందుకు సంతోషంగా ఉంది అని పేర్కొన్నారు.తోట రవి కృతజ్ఞతగా మాట్లాడుతూ.."మీ అందరి ప్రోత్సాహం వల్లనే నేను ఈ స్థానాన్ని పొందాను.గ్రామ అభివృద్ధి కోసం నా శక్తి సమర్పిస్తాను"అన్నారు.ఈ కార్యక్రమం గ్రామీయులకు,వైద్యులకు,స్థానిక సమాజానికి సూార్తిదాయకంగా నిలిచింది.

# మొఘల్ లను ఎదిరించిన వీరుడు శివాజీ






విగ్రహ దాత ప్రవీణ్ కుమార్

ఎనగండ్లలో ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ..

**కొల్చారం,డిసెంబర్21(సూర్యరేఖ)**గెరిల్లా యుద్ధతంత్రంలో ప్రసిద్ధి చెంది మొఘలులను సమర్థవంతంగా ఎదుర్కొన్న యోధుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని విగ్రహ దాత వడ్ల ప్రవీణ్ కుమార్ స్పష్టం చేశారు.ఆదివారం మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామంలో శివాజీ విగ్రహ నిర్మాణానికి పురోహితులు ప్రసన్నకుమార్ వేదమంత్రముల మధ్య భూమిపూజ జరిగింది.ఈ సందర్భంగా విగ్రహ దాత వడ్లప్రవీణ్ కుమార్ (అయ్యప్ప ఎంటర్ప్రైజెస్) మాట్లాడుతూ...ఛత్రపతి శివాజీ మహారాజ్ (1630-1680)గొప్ప మరాఠా యోధుడు,వ్యూహకర్త మరియు మరాఠా సామ్రాజ్య స్థాపకుడు,బీజాపూర్ సుల్తానేట్ను ఎదిరించి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించారు.ఆయన ధైర్యం సైనిక నైపుణ్యం,లౌకిక పాలన,మత సహనం మరియు బలమైన ప్రభుత్వ వ్యవస్థకు ప్రసిద్ధి చెందారు.1674లో రాయగఢ్ ఛత్రపతిగా పట్టాభిషేకం చేసుకున్నారు.తల్లిదండ్రులు తల్లి జిజాబాయి,తండ్రి షాజీ భోంస్లేలకు1630లో ఫిబ్రవరి 19న శివనేరి కోటలో జన్మించారు.తల్లి జిజాబాయి, సంరక్షకుడు దాదోజీ కొండేయో పర్యవేక్షణలో శిక్షణ పొంది రామాయణ, మహాభారతాల నుండి సూార్తి పొందారు,యుద్ధ విద్యలు నేర్చుకున్నారు. బీజాపూర్ సుల్తానేట్ నుండి స్వతంత్ర మరాఠా రాజ్యాన్ని స్థాపించారు. 1674లో రాయగఢ్ కోటలో పట్టాభిషేకం జరిగింది.మత సహనం,మహిళల పట్ల గౌరవం,బలమైన ప్రభుత్వ వ్యవస్థను స్థాపించారు. ఏప్రిల్ 3,1680న రాయగఢ్ కోటలో తీవ్ర జ్వరంతో మరణించారు. శివాజీ మహారాజ్ ధైర్యం,దార్శనికత, నాయకత్వ లక్షణాలకు నిదర్శనంగా నిలిచారు, మరాఠా సామ్రాజ్యాన్ని విస్తరించారని ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కె. ప్రజాపతి,కె.శ్రీధర్ గౌడ్ ,జి.నాగశైలం,కె.సంతోష్ కుమార్,వి.మహేష్ యాదవ్ తో పాటు గ్రామ పెద్దలు, యువకులు,ప్రజలు పాల్గొని భూమిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వరదలా ఉచిత పథకాలు పెనుభారం,ఆర్థిక పరిస్థితి తెలుసుకొని మసలుకోవాలి..

వెంకటేష్ యాదవ్.



**నాంపల్లి,హైదరాబాద్, డిసెంబర్ 21 (సూర్యరేఖ)** పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ఏ ప్రభుత్వాలైన కొత్తగా పథకాలను రూపకల్పన చేసి ప్రవేశ పెడతాయని వరదలా ఉచిత పథకాల హామీలు,ఉచిత పథకాలు అమలు పెనుభారంగా మారుతోందని,ఆర్థిక పరిస్థితి తెలుసుకొని మసలుకోవాలని భారతీయ జనతా పార్టీ జియాగూడ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వానికి హితవు పలికారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ... పాలకుల తీరుతో వరదలా ఉచిత పథకాలతో తీవ్ర నష్టం జరుగుతోందని రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి తెలుసుకొని మసలుకోవాలని,అప్పుడే పేదరిక నిర్మూలన సాధ్యం అని హితబోధ చేశారు.తెలంగాణలో ఫ్రీబస్,రూ.500కే గ్యాస్ సిలిండర్,200యూనిట్ల ఉచిత కరెంట్ లాంటి పథకాలను రాష్ట్ర ఆర్ధిక పరిస్థితి సహకరించకున్నా ప్రభుత్వం అమలు చేస్తోంది.అయితే దీని భారం అటు తిరిగి,ఇటు తిరిగి మళ్లీ రాష్ట్ర ప్రజలపైనే పడుతుందన్న విషయం మనం మరిచిపోవద్దని పేర్కొన్నారు.ఈ పథకాలు పేదరికంలో ఉన్న ఎంతమంది లబ్ధిదారులకు చేరుతున్నాయని ఆలోచించాలన్నారు.ఉచిత పథకాలు ఎన్నికల హామీగా ఇచ్చి వాటి అమలుకు ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకున్నా పాలకులు రుణాలు తేచ్చి మరీ మన నెత్తి మీద అప్పుల కుప్ప పెడుతున్నారని అన్నారు.దేశ వ్యాప్తంగా అమలవుతున్న ఉచిత రేషన్ పథకం నిజమైన లబ్ధిదారులకు అంది పేదరిక నిర్మూలన జరిగి అది దేశాభివృద్ధికి ఉపయోగపడుతుంది అన్నారు.కానీ,నేటి పాలకుల తీరుతో ఆలక్ష్యానికి తూట్లు పడుతున్నాయి. దీంతో రాష్ట్రాలు అప్పుల భారంతో సతమతవుతున్నాయని వెంకటేష్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు.

# తెలంగాణ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కలిసిన జేఏసీ నాయకులు

**న్యాయం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది..**
**మంత్రి వివేక్ వెంకటస్వామి హామీ.**



**నాంపల్లి,హైదరాబాద్,డిసెంబర్21(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఉద్యోగ భద్రత,హక్కులు,సంక్షేమం పరిరక్షణ కోసం ప్రత్యేకంగా ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పులి లక్ష్మయ్య నేతృత్వంలో ఔట్సోర్సింగ్ జేఏసీ నాయకులు రాష్ట్ర లేబర్ మినిస్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న సుమారు రెండు లక్షల మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి ద ృష్టికి తీసుకెళ్లారు.ఈ సందరరేగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ... ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఎన్నో సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో,ఉద్యోగ భద్రత లేకపోవడం, సమయానికి జీతాలు అందకపోవడం వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రభుత్వ శాఖల్లో కీలక సేవలు అందిస్తున్నప్పటికీ శాశ్వత ఉద్యోగులతో సమానమైన సౌకర్యాలు లేకుండా పనిచేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితికి శాశ్వత పరిష్కారంగా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అత్యవసరమని స్పష్టం చేశారు.

**-మంత్రి గడ్డం వివేక్ స్పందిస్తూ..**

మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి జేఏసీ నాయకుల సమస్యల వినతిని శ్రద్ధగా విని స్పందించారు.ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా ఆలోచిస్తోందని తెలిపారు. కార్పొరేషన్ ఏర్పాటు అంశంతో పాటు ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను రాబోయే క్యాబినెట్ సమావేశంలో చర్చిస్తామని హామీ ఇచ్చారు.ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం జరిగేలా తగిన నిర?యాలు తీసుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని,ప్రభుత్వం నుంచి సానుకూల నిర?యాలు వెలువడతాయన్న ఆశాభావాన్ని జేఏసీ నాయకులు వ్యక్తం చేశారు.మంత్రిని కలసిన వారిలో జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ రాజమ్మద్,నాయకులు క్రాంతి కుమార్,కోశాధికారి సంతోష్ కుమార్, జగదీష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతిపిత మహాత్మాగాంధీ పేరుతో లగించడం అత్యంత దుర్మార్గం





**కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండన..**

**నారాయణపేట జిల్లాప్రతినిధి,డిసెంబర్21 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం దగ్గర ధర్నా చేపట్టడం జరిగింది.ఈ సందరరేలో గ్రామీణ ప్రాంత ప్రజలకు వంద రోజులు గ్యారంటీ ఉపాధి పనులు కల్పించాలని ఉద్దేశ్యంతో అప్పటి కాంగ్రెస్ యూపీ ఏ ప్రభుత్వం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో ప్రవేశ పెట్టిన జాతీయ మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకంను పథకం నుండి జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించడం అత్యంత దుర్మార్గమైన చర్యఅని,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు.దీనిని వ్యతి రేకస్తూ టీపీసీసీ,డీసీసీ మంత్రి వాకిటి శ్రీహరి ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం పరింకరెడ్డి,మాజీ డిసీసీ అధ్యక్షులు కుంభం,శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహం ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందరరేగా మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ. బీజేపీ ప్రభుత్వం దేశాన్ని పాలించే అర్హత కోల్పోయి చరిత్రను మార్చే ప్రయత్నాలు చేస్తోందని మండిపడ్డారు.దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహానేత మహాత్మాగాంధీ పేరు పథకాల నుంచి తొలగించడం అంటే గాంధీజీ సిద్ధాంతాల పై,రాజ్యాంగ విలువలపై నేరుగా దాడి చేయడమే అని విమర్శించారు.బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి గాంధీ పేరు తుడిచి పెట్టే ప్రయత్నాలు చేయడమే కాకుండా నెహ్రూ గాంధీ కుటుంబాన్ని అవ మానించేలా రాజకీయాలు చేస్తూ.!ప్రజల దృష్టిని మళ్లించేందుకు చరిత్రను వక్రీకరించే చర్యలు నిరంతరం కొనసాగిస్తున్నదని ఆరోపించారు. గాంధీ పేరు లేకుండా అభివృద్ధి జరగదని,గాంధీ సిద్ధాంతాలు లేకుండా భారతదేశం ముందుకు సాగదని స్పష్టం చేస్తూ,ఈ తరహా నిరయాలను వెంటనే వెనక్కి తీసు కోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ గాంధీ ఆశయాలను రాజ్యాంగ విలువలను ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాడుతూనే ఉంటుందని ఈ సందరరేగా నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి,మాజీ మార్కెట్ ఛైర్మెన్లు బండి. వేణుగోపాల్ సరఫ్ నాగరాజ్,పట్టణ అధ్యక్షులు ఎండి.సలీం,ఆర్టివో బోర్డ్ సభ్యుడు పోషల్ రాజేష్,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎండి. గౌస్,మార్కెట్ వైస్ చై ర్మన్ కోణంగేరి హన్మంతు మార్కెట్ డైరెక్టర్ బోయ.శరణప్ప,లిఖి రఘు మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు మహిమూద్ ఖురేషి,మాజీ కౌన్సిలర్లు అలెనూర్ వినోద్ మారుతీ రమేష్,మాజీ ఎంపిటిసిలు పెరపల్ల శంకర్ జనార్ధన్ గౌడ్, మాగనూర్ మండలం మాజీ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి,ఉట్కూరు మండల అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి కొక్కు శంకర్ యూత్ అధ్యక్షులు అంజిరెడ్డి, శంకర్ సాయిరెడ్డి ఎరుకలి వెంకటయ్య,ప్రశాంత్, వెంకటేష్,సిలిగిరి శ్యామ్ గోపాల్,తిరుపతి నాయక్ నర్సింహా అనిల్ సాధతుల్లా,రియాజ్ నాయకులు కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గం కొత్త కార్యదర్శి ఎన్నిక

**బెల్లంపల్లి,డిసెంబర్21(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని గంగారం విజ్ఞాన్ భవన్‌లోభారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి నియోజకవర్గ కమిటీ కొత్త సభ్యులను ఎన్నుకునే కార్యక్రమం విజయవంతంగా జరిగింది.ఈ సమావేశానికి ప్రధాన అతిథులుగా పార్టీ కంట్రోల్ కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి,రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూరిమ విచ్చేశారు. పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.మిట్టపల్లి వెంకటస్వామి ప్రసంగంలో,దేశ స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మహాత్మాగాంధీ పేరును చరిత్ర నుండి తొలగించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, బిజెపి,ఆర్ఎస్ఎస్ పార్టీలు నిజమైన దేశభక్తి కోసం మాట్లాడడం కష్టం అని వ్యాఖ్యానించారు.ఆయన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దేశ స్వాతంత్ర పోరాటాల కీర్తిని గుర్తు చేశారు.రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూరిమ,నూతనంగా ఎన్నికైన కమిటీ నియోజకవర్గ సమస్యలపై సంఘటిత అసంఘటిత కార్మికులను ఏకైకంగా పనిచేయించడం ద్వారా పార్టీ పూర్వ వైభవాన్ని తిరిగి సాధించగలదని అన్నారు.నియోజకవర్గ కార్యదర్శిగా ఎన్నికైన దాగం మల్లేష్,తనపై నమ్మకముంచిన రాష్ట్ర,జిల్లా,పట్టణ,మండల,ప్రజా సంఘాలు ట్రేడ్ యూనియన్ల నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పార్టీని పూర్వ వైభవంలోకి తీసుకువెళ్ళడానికి,రాబోయే ఎన్నికల్లో పార్టీ శ్రేణులను ముందస్తుగా సిద్ధం చేయడానికి తమ వంతు ప్రయత్నం చేస్తానని స్పష్టంగా చెప్పారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ,బికేఎంయు జాతీయ సమితి సభ్యులు అక్కపెల్లి బాపు తాండూర్ మండల కార్యదర్శి కొండు బానేష్ వేమనపల్లి మండల కార్యదర్శి అందె పురుషోత్తం,జిల్లా సమితి సభ్యులు గుండ చంద్ర మాణిక్యం,డిఆర్ శ్రీధర్ మేకల రాజేశం, బొల్లం



తిలక్ అంబేద్కర్ కొంకుల రాజేష్,శాలిగామ సంతోష్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు బొల్లం సోనీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జాడిపోశం శాంతిగాని మైన్ ఫిట్ కార్యదర్శి దాసరి తిరుపతిగౌడ్,సహాయ కార్యదర్శి మంతెన రమేష్, కాసిపేట మైన్ ఫిట్ కార్యదర్శి మినుగు లక్ష్మీనారాయణ గిరిజన సమాఖ్య హనుమంతు, మండల సహాయ కార్యదర్శులు సర్వేశం ప్రహ్లాద్, పట్టణ మండలాల కార్యవర్గ సభ్యులు,సమితి సభ్యులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,డిసెంబర్ 21(సూర్యరేఖ)**చిలుకానగర్ లో షటిల్ స్పేస్ బ్యాడ్మింటేషన్ అకాడమీ బీఆర్ఎస్ నాయకులు జల్లిమోహన్ ఆధ్వర్యంలో ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.బ్యాట్మెంటేషన్ లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేయడం జరిగినది.యువకులు క్రీడలతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు.క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పల్లె నర్సింగ్ రావు,గుడి మధుసూదన్ రెడ్డి,పిట్టల నరేష్,ఈరేల్లి రవీందర్ రెడ్డి, కొంపెల్లి రవీందర్, సత్యరాజ్ గౌడ్,తిరుమలేష్, కొంపల్లి రాజు,రాజు,గడ్డం పాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## లూర్ధుమాత చర్చిలో సెమి క్రిస్మస్ వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన పరమేశ్వర్ రెడ్డి**




**ఉప్పల్,డిసెంబర్21(సూర్యరేఖ)**రామంతాపూర్ చర్చి కాలనీలోని లూర్ధుమాత చర్చిలో సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.కేక్ కట్ చేసి లుకాస్ ఆధ్వర్యంలో పరమేశ్వర్ రెడ్డి బట్టలు పంపిణీ చేశారు.ఫాదర్ ఆనంద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ప్రత్యేక ప్రార్థనలో పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు జానీ,సుధాకర్,సతీష్ వినోద్ డేవిడ్ ప్రవీణ్ కుమార్,భాస్కర్,రత్నారెడ్డి,లుద్ది రెడ్డి వినయ్ కిరణ్ రాజు చోటు చిన్నారావు,రాయన్న ,చర్చి ఫాదర్స్ ఫాదర్ ఆనంద్,సందీప్ ఫాదర్ ప్రవీణ్ ప్రాంచి ఫాదర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న షబ్బీర్ అలీ.



**కామారెడ్డి,డిసెంబర్21(సూర్యరేఖ)**హైదరాబాదులో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ పాల్గొన్నారు క్రైస్తవ సోదరులకు బహుమతులు అందజేశారు అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ...రాష్ట్రంలో కుల మతాలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని,ప్రజలంతా యేసయ్య దీవెనలతో చల్లగా ఉండాలని కోరుకున్నారు.ఈ వేడుకల్లో టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,పొన్నం ప్రభాకర్ గౌడ్,వాకిటి శ్రీహరి తోపాటు వివిధ కార్పొరేషన్ చైర్మన్ పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్ గా పదవి బాధ్యతలు చేపట్టే మద్దూరి నవ్యనాగరాజు శుభాకాంక్షలు..

**కొత్తకాపు నాగేష్ ముదిరాజ్**



**మనోహరబాద్,డిసెంబర్21 (సూర్యరేఖ)** గ్రామ సర్పంచ్ గా నేడు పదవి బాధ్యతలు స్వీకరించునున్న మద్దూరి నవ్యనాగరాజు ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్,లకు గ్రామస్తుడు కొత్తకాపు నాగేష్ ముదిరాజ్,వీరబోయిన నవీన్ ముదిరాజ్,లు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తకాపు నాగేష్ ముదిరాజ్ మాట్లాడుతూ... గ్రామంలో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ గ్రామంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు.

# యూరియా..ఇక సులువయా.!

**యూరియా..దారి తప్పకుండా**
**స్లాట్ బుకింగ్ విధానంలో సరఫరా..**



**చెన్నూర్,డిసెంబర్ 21(సూర్యరేఖ)**యూరియా కొనుగోలు కోసం రైతులు లైన్‌లో నిలబడి సమయం వృథా కాకుండా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన యూరియా పంపిణీ విధానంను ప్రవేశపెట్టింది.ఈ విధానంలో భాగంగా రైతులు ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్‌ను ఉపయోగించి సులభంగా యూరియా పొందవచ్చు..ఈ యాప్‌ను ఉపయోగించేందుకు ప్లే స్టోర్ నుండి యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి.. యాప్‌లో అడిగిన వివరాలైన ఫోన్ నంబర్, పట్టాదారు పాస్‌బుక్ నంబర్ నమోదు చేసిన తర్వాత ఓటీపీ వస్తుంది.ఓటీపీ ధృవీకరణ అనంతరం రైతు భూమి వివరాలు యాప్‌లో కనిపిస్తాయి. తదుపరి,సాగు చేసిన పంట వివరాలను నమోదు చేస్తే,ఆ పంటకు అనుగుణంగా అవసరమైన యూరియా బస్తాల సంఖ్య యాప్‌లోనే చూపబడుతుంది.రైతు అవసరమైన బస్తాల సంఖ్యను నమోదు చేసి,తనకు సమీపంలోని ఎరువుల దుకాణాన్ని ఎంపిక చేయాలి.పూర్తి వివరాలు నమోదు చేసిన తర్వాత రైతు ఫోన్ నంబర్‌కు ఒక ప్రత్యేక నంబర్ (కోడ్) వస్తుంది.ఆ నంబర్‌ను ఎరువుల దుకాణంలో చూపిస్తే యూరియా బస్తాలు అందజేయబడతాయి. యాప్‌లో నమోదు చేయకుండా ఏ ఎరువుల దుకాణానికి వెళ్లినా యూరియా ఇవ్వబడదు.కావున రైతు సోదరులు తప్పనిసరిగా తమ మొబైల్ ఫోన్లలో ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలని కోరడమైనది.ఈ యాప్‌కు సంబంధించి ఏవైనా సందేహాలు లేదా ఇబ్బందులు ఎదురైతే,రైతులు తమకు సమీపంలోని వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించవచ్చు. ఈ యాప్‌కు సంబంధించి ఏవైనా సందేహాలు లేదా ఇబ్బందులు ఎదురైతే,రైతులు తమకు సమీపంలోని వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించవచ్చు అని మండల వ్యవసాయ అధికారి అత్తె సుధాకర్ తెలిపారు.

## గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆటో యూనియన్ సభ్యులకు సహాయ వితరణ..



**ఉప్పల్,డిసెంబర్21(సూర్యరేఖ)**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం నిస్వార్థంగా కృషి చేసిన ఆటో యూనియన్ సభ్యులకు భువనగిరి రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో నిర్వహించనున్న పూజా కార్యక్రమానికి అవసరమైన సహాయ వితరణను చేపట్టారు.ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులు తమకు అందిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.గుడి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఆటో యూనియన్ చేసిన సేవలు ప్రశంసనీయమని,భవిష్యత్తులో కూడ చిలుకనగర్ డివిజన్ ప్రజల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

# రామయంపేటలో శ్రీఅయ్యప్పస్వామి దేవాలయం ప్రథమ పుష్కర బ్రహ్మోత్సవాలు ప్రారంభం







**భక్తిశ్రద్ధల నడుమ రామాయంపేటలో అయ్యప్ప స్వామి పుష్కర బ్రహ్మోత్సవాలు సాగుతున్నాయి..**
**స్వామి నామస్మరణతో మారుమోగిన రామాయంపేట..**

**రామయంపేట,డిసెంబర్21(సూర్యరేఖ)** రామయంపేట పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి దేవాలయంలో ప్రథమ పుష్కర బ్రహ్మోత్సవాలు మూడు రోజుల పాటు వైభవంగా ఉత్సవాలు భక్తులతో ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.పల్లె జితేందర్ గౌడ్ గురు స్వామి,నగేష్ గురుస్వాముల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నఈ బ్రహ్మోత్సవాలు భక్తుల శ్రద్ధాభక్తులతో ఆధ్యాత్మిక వైభవాన్ని సంతరించుకున్నాయి.ఉత్సవాల్లో భాగంగా తొలి రోజు ప్రభాత పూజ,నవగ్రహ హోమం,సుదర్శన హోమం,సామూహిక కుంకుమార్చన మూలమంత్ర హోమం,నవ కలశాభిషేకం,పడి మంగళహారతి,అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు భక్తుల మధ్య భక్తి పారవశ్యంతో నిర్వహించారు.అదేవిధంగా ధ్వజ ప్రతిష్ట ధ్వజారోహణం,ఉత్తర పూజ,పుష్పాభిషేకం, హరివరాసనం వంటి పూజా కార్యక్రమాలు ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపాయి. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్,గురు స్వామి పల్లె జితేందర్ గౌడ్ మాట్లాడుతూ...నేటి నుండి మూడు రోజుల పాటు శ్రీఅయ్యప్ప స్వామి పుష్కర బ్రహ్మోత్సవాలను భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఉత్సవాల్లో భాగంగా సుదర్శన హోమం మృత్యుంజయ హోమం,సింగారి మేళంతో స్వామివారి ఊరేగింపు,సహస్ర కలశాభిషేకం స్వర్ణాభిషేకం,అరట్టు చక్రస్నానం ఊరేగింపు వంటి విశేష కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీఅయ్యప్ప స్వామివారి దివ్య అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ పుష్కర బ్రహ్మోత్సవాలు రామయంపేటతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులను విశేషంగా ఆకర్షిస్తూ,పట్టణాన్ని ఆధ్యాత్మిక కాంతులతో ఉజ్వలింపజేస్తున్నాయి.

## ఎంపీటీసీ బరిలో సీనియర్ జర్నలిస్ట్ గర్ధాస్ శేఖర్



**కామారెడ్డి,డిసెంబర్21 (సూర్యరేఖ)**కామారెడ్డి నియోజకవర్గం దోమకొండ మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు దోమకొండ ఎంపీటీసీగా పోటీ చేసేందుకు గ్రౌండ్ వర్క్ చేసుకుంటున్నారు.అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీలో పనిచేశారు పొత్తులో భాగంగా మెదక్ పార్లమెంటు స్థానం నుండి పోటీ చేసిన టైగర్ నరేంద్ర ఎమ్మెల్యేగా పోటీ చేసిన యూసుఫ్ అలీ కోసం గెలుపు కోసం తన సొంత డబ్బులు 50,000 ఖర్చుపెట్టుకుని దోమకొండ మండలంలో టైగర్ నరేంద్రకు మెజార్టీ తెప్పించారు.తెలుగుదేశం పార్టీ భారతీయ జనతా పార్టీ పొత్తులో భాగంగా 1999లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సయ్యద్ యూసుఫ్ అలీగెలుపు నాకు కృషి చేశారు.సుదీర్ఘ రాజకీయ అనుభవం గల శేఖర్ ఈసారి దోమకొండ ఎంపీటీసీగా పోటీచేసి ప్రజలకు సేవ చేయాలని సంకల్పంతో ఉన్నారు. గత 20 సంవత్సరాలుగా పలు దినపత్రికలలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్గా పనిచేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ వార్తలు సేకరిస్తున్నారు. మొదటిసారి భారతీయ జనతా పార్టీ నుంచి ఎంపీటీసీగా పోటీ చేశారు. రెండవసారి నాలుగో వార్డ్ నుండి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి టిఆర్ఎస్ అభ్యర్థి పై ఓడిపోయారు.ఈసారి ఎలాగైనా ఇండిపెండెంట్ అభ్యర్థిగా నా లేదా ఏదైనా పార్టీ బీఫామ్ ఇస్తే ఎంపీటీసీగా పోటీ చేసి ప్రజలకు సేవలు అందిస్తానని గర్ధాస్ శేఖర్ తెలిపారు.

## మల్లికార్జుననగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ..





**రాజేంద్రనగర్,డిసెంబర్21(సూర్యరేఖ)** రాజేంద్ర నగర్ సర్కిల్ పరిధిలోని లక్ష్మీగూడలోని శ్రీ మల్లికార్జుననగర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంవత్సరంలో పాలకవర్గం పని చేయనున్నట్లు అడికె మహేందర్ తెలిపారు. ఆదివారం మల్లికార్జుననగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సమావేశమైన 2026 క్యాలెండర్ ను అడికె మహేందర్ ఆధ్వర్యంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మల్లికార్జుననగర్ లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.నూతన సంవత్సరంలో ఈ మేరకు అసోసియేషన్ సభ్యులు పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మహేందర్ సింగ్ ఠాగూర్,జ్ఞానేశ్వర్,సోమశేఖర్,అడికే భరత్ కుమార్,కిషన్ సింగ్,ఆంజనేయులు శ్రీనివాస్, అంబదాస్ రెడ్డి,రామకృష్ణ,అడికే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన ముదిరాజ్ సోదరులకు సన్మానం



**దామరగిద్ద,డిసెంబర్21(సూర్య రేఖ) :** దామరగిద్ద మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన ముదిరాజ్ సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డుమెంబర్స్ లను ముదిరాజ్ మహా సభ ముఖ్య నాయకులు సన్మానించారు.మండలంలోని వివిధ గ్రామ పంచాయితీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డు సభ్యలను మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువా పూలమాలలతో సన్మానించి ముమ్మందు జరగబోయే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలో ముదిరాజ్ నాయకులు,యువత ఇలాగే కలిసి కట్టుగా ఉండి అత్యధిక స్థానాలను గెలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులను పటేల్ శ్రీను ముదిరాజ్, మన్నపూర్ రవి ముదిరాజ్,పీఏసీఎస్ చైర్మన్ పుట్టి ఈదాప్ప ముదిరాజ్,మండల అధ్యక్షులు సర్పంచ్ కావాలి మొగులప్ప,మాజీ ఎంపీటీసీ శేఖర్, కంసాన్పల్లి సర్పంచ్ శ్రీనివాస్ వారిని కానుకుర్తి గ్రామ సర్పంచిగా గెలుపొందిన నారానోళ్ళ నారాయణ ముదిరాజ్ సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతన పాలకవర్గాన్ని సన్మానించిన చత్రపతి యువసేన




**కొల్చారం,డిసెంబర్21(సూర్యరేఖ)** మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన కొల్చారం గ్రామానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్ గా దేవనగారి శేఖర్ తోపాటు నలుగురు వార్డ్ మెంబర్లు గెలవగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన8 మంది వార్డు మెంబర్లుగా గెలవడంతో ఆదివారం కొల్చారం గ్రామ పంచాయతీలో కొల్చారం గ్రామ చత్రపతి యువసేన ఆధ్వర్యంలో సర్పంచ్ దేవన్నగారి శేఖర్ తో పాటు ఉపసర్పంచ్ కోరంపల్లి గోపిరాణి,వార్డు మెంబర్లు కృష్ణ అంజనిపుత్ర, వనమాల శ్రీధర్ రాణి,చింతల కృష్ణ లక్ష్మి షేకులు గడ్డం యాదగిరి,ఎర్రోళ్ల శ్రీను, నేరెళ్ల సత్య నారాయణ యాదగిరి,చింతల బాలమణి బ్యాగరి ప్రవీణ్,భాగేష్,లను కొల్చారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శాలువా కప్పి స్వీట్ తినిపించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో చత్రపతి యువసేన అధ్యక్షుడు సాయికిరణ్ రెడ్డి. ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్,ఛత్రపతి యువసేన సభ్యులు సాకేత్,ప్రసాద్,అఖిల్,సాయికిరణ్. రాకేష్,. నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్లకుంట నాగరాజు మెమోరియల్ క్రికెట్ మ్యాచ్

**కల్లూరు మినీ స్టేడియంలో**
**సీనియర్స్‌పై విజయం సాధించిన జూనియర్స్ జట్టు...**
**రెండు మ్యాచ్ ల సిరీస్ లో సత్తా చాటిన జూనియర్ క్రికెటర్లు...**




**ఖమ్మం,డిసెంబర్21(సూర్య రేఖ) :** కల్లూరు మినీ స్టేడియంలో సీనియర్స్ క్రికెటర్స్,జూనియర్ క్రికెటర్స్ జట్ల మధ్య రెండు క్రికెట్ మ్యాచ్‌ల సిరీస్ నిర్వహించారు.ఈ రెండు మ్యాచ్‌లలోనూ కల్లూరు జూనియర్స్ క్రికెట్ జట్టు అద్భుత ప్రదర్శనతో విజయం సాధించింది.జూనియర్స్ జట్టు కెప్టెన్‌గా ఆనంద్,సీనియర్స్ జట్టు కెప్టెన్‌గా అశోక్ బాధ్యతలు నిర్వర్తించారు.బెస్ట్ బ్యాట్స్‌మెన్ అవార్డును ఉపేంద్ర,బెస్ట్ బౌలర్ అవార్డును డానియల్,ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అఖిల్ అందుకున్నారు. మ్యాచ్ ముగిసిన అనంతరం ఈ అవార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమం సీనియర్ ఫిజికల్ డైరెక్టర్,కల్లూరు మినీ స్టేడియం ఇన్‌ఛార్జ్ పసుపులేటి వీర రాఘవయ్య ఆధ్వర్యంలో జరిగింది.ఈ అవార్డు కార్యక్రమంలో కల్లూరు మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు,నాయకులు ఆళ్లకుంట నర్సింహారావు,దామల సురేష్ బాబు,రాజబోయిన నరసింహారావు పాల్గొన్నారు.అదేవిధంగా స్టేడియంలోని క్రీడా కోచ్‌లు గౌతమ్, గోపాలరావు,క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సూర్య


# హిందూ సమ్మేళనంలో సామూహిక హనుమాన్ చలిసా పారాయణం





**నాంపల్లి, హైదరాబాద్,డిసెంబర్ 21(సూర్యరేఖ)** మెహదీపట్నం పుల్లారెడ్డి కళాశాలలో హిందూ సమ్మేళనంలో సామూహిక హనుమాన్ చలిసా పారాయణం కార్యక్రమం ఆద్యంతం భక్తి పారవశ్యంతో సాగింది.ఈ కార్యక్రమంలో బర్ధారి బైరాగి పంత్ రథదున బడా ఆసన్,రాజస్థాన్ పీర్ మంగళనాథ్ జీ కపోతే,గురు అనునాథ్ జీ కాశిష్య,అఘోరపీఠం భాగ్యనగర్ వ్యవస్థాపకుడు నాగనాథ్ కాల్ అఘోర మహారాజ్,భాగ్యనగర్ లాంగర్ హౌస్ రాంచందర్ మట్,సంగం టెంపుల్ మహంత్ శ్రీరాహుల్ దాస్ జీ బాబా,బీజేపీ గుడిమల్కాపూర్ నేత దేవర వంశీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...ఉదయాన్నే 11సార్లు హనుమాన్ చాలీసా చదవలేని వారు ఉదయం స్నానం చేసి రాత్రి పడుకునే లోపల శుచిగా ఉన్నప్పుడు మిగిలిన 10సార్లు పూర్తిచేయాలన్నారు.ఇలా రోజుకు 11సార్లు పారాయణం చేసినవారికి ఎటువంటి అనారోగ్య సమస్య ఉన్నా వాటినుంచి ఉపశమనం లభిస్తుందన్నారు.చంటి పిల్లలకు మూడు నాలుగేళ్లలోపు పిల్లలకు వచ్చే అంటు వ్యాధులు కానీ,భయంతో వచ్చేజ్వరాలకు కానీ,దృష్టి దోషాల నుంచి కాపాడటానికి చేతిలో విభూతి తీసుకుని 11 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ చేసి అది పిల్లలకు పెడితే వారికి రక్షగా ఉంటుందని జ్యోతిష్య పండితులు వివరిస్తున్నారన్నారు. వజ్రతుల్యమైన దేహాన్ని పొందేందుకు ఈ స్తోత్రం ఉపయోగ పడుతుందని జాతకంలో గండ దోషాలు ఉన్నా,మనకున్న వాహనం వల్ల రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతున్నా హనుమాన్ చాలీసా పారాయణ చేస్తే వాటినుంచి తప్పించుకో వచ్చునాని తెలిపారు. మృగశిర నక్షత్రం రోజు108 సార్లు పారాయణ చేస్తే ఆవ్యాధులు అదుపులో ఉండటానికి అవకాశం ఉంటుందని అంతటి విశేషవంతమైన స్తోత్రం ఈస్తోత్రం అన్నారు.ఈ కలియుగంలో మనం పొందే నారోగ్యాలన్నింటి నుంచి బయట పడేందుకు హనుమాన్ చాలీసా దివ్యమైనటువంటి స్తోత్రం అన్నారు.కోడూరి ఓంప్రకాష్ గత 20 సంవత్సరాలుగా స్వయంసేవక్ తృతీయవర్ష శిక్షావర్గ పూర్తి, గతంలో కామారెడ్డి జిల్లా సేవాప్రముఖ్ గా,ఎం,ఎస్,సి.బీఈడి విద్యాభ్యాసం పూర్తి అయిన తర్వాత సంఘ ప్రచారక్ గ రావడం జరిగిందని,ఇందూర్ నగర ప్రచారక్గా సికింద్రాబాద్ భాగప్రచారక్ గా పనిచేసి ప్రస్తుతం కూకట్ పల్లి మరియు గోల్కొండ భాగ్ లలోనీ గేటెడ్ కమ్యూనిటీ ప్రచారక్గా ప్రస్తుతం బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో రాధా కృష్ణ,ముకేశ్, మురళి, హీరా సింగ్,భగవత్ రెడ్డి విజయలక్ష్మి,మధు చారి,ప్రభాకర్, రూపేష్ ప్రవీణ్, వాసు రాజు శివ,ప్రశాంత్,రాహుల్ చంద్ర తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# సులేమాన్ నగర్ డివిజన్‌లో బస్తీల సమస్యల పరిష్కారానికి కృషి







**డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ జహీరుద్దీన్**

**రాజేంద్రనగర్,డిసెంబర్21(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని సులేమాన్ నగర్ డివిజన్ లో బస్తీల సమస్యల పరిష్కారానికి అన్ని రకాల చర్యలు తీసుకునేందుకు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ జహీరుద్దీన్ అన్నారు. ఆదివారం సులేమాన్ నగర్ డివిజన్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని డివిజన్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ జహీరుద్దీన్ అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్థానికంగా బస్తీలలో ఉన్న సమస్యలను గుర్తించాలని,వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి పైప్‌లై నిర్మాణం వంటి పనులు చేపడుతున్నామన్నారు.ప్రతి బస్తీలో ఏదో ఒక అభివృద్ధి పని చేశామన్నారు.ఈ కార్యక్రమంలో షైక్ నయీముద్దీన్,అబ్దుల్ రెహమాన్,మొహమ్మద్ ఇబ్రహీం మొహమ్మద్ షకీల్,మొహమ్మద్ నవాజ్,షేక్ మహబూబ్,మొహమ్మద్ ముజాహిద్ మొహమ్మద్ అక్రం,షేక్ సలీం,శివ,దౌలత్ భాషా మొహమ్మద్ సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పోలీస్ అకాడమీలో ప్రపంచ రెండవ మెడిటేషన్ డే





**పాల్గొన్న అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్ట్**

**రాజేంద్రనగర్,డిసెంబర్21(సూర్యరేఖ)** ధ్యానం మానసిక ఉల్లాసంతో పాటు జ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్ట్ అన్నారు.ప్రపంచ రెండవ మెడిటేషన్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పోలీస్ అకాడమీలో ధ్యాన కార్యక్రమం నిర్వహించారు.ప్రపంచ రెండవ మెడిటేషన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధుల ఆధ్వర్యంలో శిక్షణార్థులకు ధ్యాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి శ్రీనివాసన్ మాట్లాడుతూ...ధ్యానం మనిషి శారీరక,మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడడమే కాకుండా ప్రపంచ శాంతి సాధనకు సమర్థవంతమైన మార్గమని తెలిపారు.ముఖ్యంగా పోలీస్ వృత్తిలో నిరంతర ఒత్తిడితో పనిచేసే అధికారులు ధ్యానాన్ని నిత్యజీవితంలో భాగంగా చేసుకుంటే,వృత్తిపరంగా మరింత సమర్థవంతంగా,సమతుల్యంగా విధులు నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు.అకాడమీ డైరెక్టర్ అభిలాషబిస్ట్ ఆహ్వానం మేరకు ట్రైనీ డీఎస్పీలకు ఈ ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అవుట్డోర్ అసిస్టెంట్ డైరెక్టర్లు భరత్,రమణ,ఇండోర్ డీఎస్పీలు ఆదూరి శ్రీనివాసరావు టి.శ్రీనివాసరావు రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మహేష్,ఫణి,క్వార్టర్ మాస్టర్ శ్రీనివాసరావు ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.మొత్తం 112 మంది ప్రొబేషనరీ డీఎస్పీలు అకాడమీ ఫుట్బాల్ గ్రౌండ్ నిర్వహించిన ఈ ధ్యాన కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపులో అకాడమీ తరపున ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు శ్రీనివాసన్,శ్రావణ్,స్రవంతిలకు వారి సేవలను గుర్తించి మెమంటోలు ప్రదానం చేశారు.ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధులు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి శిక్షణార్థులకు ధ్యానంపై అవగాహన కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## త్వరలో డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభిస్తాం

**నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్**



**ఉప్పల్,డిసెంబర్21(సూర్యరేఖ)** హనుమాన్ నగర్ లో చాలా రోజుల నుండి భూగర్భ డ్రైనేజీ సమస్యలతో బస్తీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇదే విషయమై నాచారం డివిజన్ కార్పొరేటర్ కు పలుమార్లు బస్తీ వాసులు విన్నవించడంతో ఏప్రిల్ మాసంలో డ్రైనేజీ నిర్మాణం కొరకు రూ.25 లక్షలు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ద్వారా మంజూరు చేయించడం జరిగింది.టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకొని పైపులు తెప్పించే వరకు చాలా సమయం పట్టింది.కార్పొరేటర్ ప్రత్యేక చొరవతీసుకొని పనులు ప్రారంభించేందుకు పైపులు తెప్పించడం జరిగింది.విలేజి నిర్మాణ పనుల కొరకు రూ.25 లక్షలు మంజూరు చేయించినందుకు కార్పొరేటర్ కు బస్తీ వాసులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేయడమైనది.రెండు మూడు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని కార్పొరేటర్ హామీ ఇవ్వడం జరిగింది.అలాగే తొందరలోనే డ్రైనేజీ నిర్మాణము పూర్తి కాగానే సిమెంటు రోడ్లు కూడా వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్,సుజాత,రవి,మనోజ్,మల్లేష్,సుమిత్ర,నీలమ్మ, విజయ,దిలీప్,నజీర్,హరీష్,తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మహా పడిపూజలో పాల్గొన్న బిజెపి పార్టీ గోషామహల్ గోల్కొండ జిల్లా ఇంచార్జ్ వై.శ్రీధర్



**రాజేంద్రనగర్,డిసెంబర్21 (సూర్యరేఖ)** అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని బిజెపి పార్టీ గోషామహల్ గోల్కొండ జిల్లా ఇంచార్జ్ వై.శ్రీధర్ అన్నారు.బర్కత్ పురాలోని కేశవ మెమోరియల్ స్కూల్లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిర్వహించిన అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అయ్యప్ప మహా పడిపూజలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హైదరాబాద్‌లో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ నిర్వహించారు. కిషన్ రెడ్డి దంపతులు యేటా అయ్యప్ప పడిపూజ నిర్వహిస్తున్నారు.ఈసారి మరింత ఘనంగా కార్యక్రమం జరిగింది. నారాయణగూడలోని కేశవ మెమోరియల్ ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలోని మైదానంలో ఇందుకోసం భారీ ఏర్పాట్లు చేశారు.అయ్యప్ప స్వాములు,భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.పలువురు ఎంపీలు ఎమ్మెల్యేలు బిజెపి నేతలు ప్రముఖులు హాజరయ్యారు.అయ్యప్ప నామస్మరణతో పూజా ప్రాంగణం మార్మోగింది.

## రాజీ మార్గమే..రాజ మార్గం

**జాతీయ లోక్ అదాలత్ లో 3,110 కేసుల పరిష్కారం..**


**పాల్గొన్న న్యాయమూర్తి రాధిక**



**రాజేంద్రనగర్,డిసెంబర్21(సూర్యరేఖ)** రాజీమార్గమే రాజ మార్గమని,ఒక కేసులో రాజీ పడటం వల్ల ఇరువర్గాలు ఆ కేసులో గెలిచినట్లే అని రాజేంద్రనగర్ మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్,ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి రాధిక అన్నారు.పెండింగ్ లో ఉన్న కేసులు రాజీ పడదగిన సివిల్,క్రిమినల్ కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కారం చేసుకోవాలని రాజేంద్రనగర్ మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్,ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి రాధిక వివరించారు.ఈ నెల17 నుండి 21వరకు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ కోర్టు భవనముల సముదాయంలో నిర్వహించారు.ఇందులో భాగంగా మొత్తం 3110 కేసులను పరిష్కరించారు.వాటిలో రాజీ పడిన కేసులు126 ,అడ్మిషన్ కేసులు 249,విద్యుత్ చౌర్యం కేసులు168,డ్రంకన్ డ్రైవ్ కేసులు 2568 పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు న్యాయమూర్తులు నీలిమ,నిష్క పాత్రుడు,నరేష్,రత్నకుమారి,శోభ,ఏపిపిలు ప్రవీణ్ నాయక్ సంగీత,బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాసోజు యాదగిరి కార్యదర్శి బందయ్య,లోక్ అదాలత్ సభ్యులు,ప్రవీణ్ కుమార్,శ్రీధర్ రెడ్డి సుదర్శన్ వెంకట్ రెడ్డి,వరప్రసాద్ శ్రీనివాసులు సుజాత,సుధాకర్ రెడ్డి,శ్రీశైలం,జ్ఞానేశ్వర్ చారి,కోర్టు సిబ్బంది సత్యనారాయణ,రవీందర్ వెంకట రంగారెడ్డి,నరేష్ గౌడ్,న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రేక్ ఈవెన్ దాటి లాభాల బాటలో 'మోగ్లీ'.. రోషన్ కనకాలకి తొలి సూపర్ సక్సెస్!

యాంకర్ సుమ తనయుడు రోషన్ కనకాల హీరోగా నటించిన లవ్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ 'మోగ్లీ' బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని నమోదు చేసింది. సందీప్ రాజ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంలో సాక్షి సాగర్ మడోల్కర్ కథానాయికగా నటించగా, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మించారు. డిసెంబర్ 12, 2025న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం, విడుదలైన తొలి ఆట నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. సినిమా విడుదలైన తొలి వారంలోనే బ్రేక్ ఈవెన్ దాటడం విశేషం. సుమారు రూ.8 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన 'మోగ్లీ', థియేట్రికల్‌తో పాటు నాన్-థియేట్రికల్ రైట్స్ ద్వారా మొత్తం దాదాపు రూ.10 కోట్ల వసూళ్లు సాధించినట్లు సమాచారం. దీంతో నిర్మాతలకు లాభాలు అందించిన సినిమాగా 'మోగ్లీ' నిలిచింది. ప్రస్తుతం ఈ చిత్రం విజయవంతంగా రెండో వారంలోకి అడుగుపెట్టింది.రోషన్ కనకాల నటనకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. యంగ్ హీరోగా ఆయన స్క్రీన్ ప్రెజెన్స్, యాక్షన్ సన్నివేశాల్లో చూపిన ఎనర్జీ ఆకట్టుకుంటున్నాయని విమర్శకులు ప్రశంసిస్తున్నారు. ముఖ్యంగా విలన్ పాత్రలో బండి సరోజ్ కుమార్ చేసిన నటన సినిమాకు పెద్ద ప్లస్‌గా మారింది. ఆయన ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌కు ప్రత్యేకంగా ప్రశంసలు దక్కుతున్నాయి. లవ్, యాక్షన్, ఎమోషన్ మేళవింపుతో తెరకెక్కిన 'మోగ్లీ' యువతను థియేటర్లకు రప్పించడంలో సక్సెస్ అయింది. ఈ విజయంతో రోషన్ కనకాల కెరీర్‌కు మంచి బూస్ట్ లభించినట్లుగా టాలీవుడ్ వర్గాలు భావిస్తున్నాయి. రెండో సినిమాతోనే లాభాల బాట పట్టిన హీరోగా రోషన్ పేరు నిలవడం విశేషం. మొత్తానికి తనయుడు సినిమా మంచి హిట్ కొట్టడంతో సుమతో పాటు రాజీవ్ కనకాల ఆనందానికి అవధులు లేవనే చెప్పాలి.






# రోషన్‌కి జోడీగా మహేశ్ మూవీ చైల్డ్ ఆర్టిస్ట్.. సాంగ్ రిలీజ్

శ్రీకాంత్ కొడుకు రోషన్ హీరోగా నటించిన లేటెస్ట్ సినిమా 'ఛాంపియన్'. ఈ వీకెండ్ క్రిస్మస్ కానుకగా థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ క్రమంలోనే ట్రైలర్, పాటలతో బజ్ తీసుకొచ్చే కాస్త బజ్ తీసుకొచ్చారు. ఇప్పుడు మూవీలోని ఐ యామ్ ఛాంపియన్ అంటూ సాగే టైటిల్ గీతాన్ని రిలీజ్ చేశారు. ఇందులో ఒకప్పటి టాలీవుడ్ బాలనటి కనిపించడం విశేషం. మరి ఈమెని గుర్తుపట్టారా? ఛాంపియన్ మూవీలో రోషన్‌తో పాటు ఓ పాటలో కనిపించిన ఈ బాలనటి పేరు అవంతిక వందనపు. తెలుగు మూలాలున్నప్పటికీ అమెరికాలో పుట్టి పెరిగింది. మహేశ్ బాబు 'బ్రహ్మోత్సవం' మూవీతో చైల్డ్ ఆర్టిస్ట్‌గా పరిచయమైంది. తర్వాత తెలుగులో ప్రేమమ్, అక్సిజన్, బాలకృష్ణుడు, మనమంతా, రారండోయ్ వేడుక చూద్దాం, అజ్ఞాతవాసి తదితర చిత్రాల్లో బాలనటిగా చేసింది. తర్వాత ఇంగ్లీష్‌లోనూ పలు సినిమాలు, సిరీస్‌లు చేసింది. మళ్లీ ఇప్పుడు చాన్నాళ్ల తర్వాత తెలుగులో 'ఛాంపియన్'లోని స్పెషల్ సాంగ్‌లో మెరిసింది. వైజయంతీ మూవీస్ నిర్మించిన 'ఛాంపియన్' చిత్రంతో మలయాళ బ్యూటీ అనస్వర రాజన్.. టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తోంది. ప్రదీప్ అద్వైతం దర్శకుడు. స్వాతంత్ర్య బ్యాక్ డ్రాప్‌లోని పీరియాడికల్ కాన్సెప్ట్‌తో ఈ సినిమాని తెరకెక్కించారు. రోషన్ గతంలో 'పెళ్లి సందD'లో హీరోగా నటించాడు. అది అంతంత మాత్రంగానే ఆడింది. ఇదొచ్చిన మూడేళ్లకు ఇప్పుడు 'ఛాంపియన్' అదృష్టం పరీక్షించుకోబోతున్నాడు. మరి ఏమవుతుందో చూడాలి?

# ది రాజాసాబ్ మూవీపై రూమర్స్.. స్పందించిన నిర్మాత

ప్రభాస్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న చిత్రం ది రాజాసాబ్. ఈ హారర్ రొమాంటిక్ కామెడీ థ్రిల్లర్‌ను మారుతి డైరెక్షన్‌లో తెరకెక్కించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా.. సంక్రాంతికి కానుకగా థియేటర్లలో సందడి చేయనుంది. రెబల్ స్టార్ మూవీ కావడంతో ఫ్యాన్స్‌తో పాటు అభిమానుల్లోనూ భారీ అంచనాలు నెలకొన్నాయి. రెబల్ స్టార్ మూవీ కావడంతో టాలీవుడ్‌లో అప్పుడే చర్చ మొదలైంది. ఈ మూవీ రిలీజ్‌కు ముందే బిజినెస్ డీల్స్‌పై సోషల్ మీడియాలో టాక్ నడుస్తోంది. ది రాజాసాబ్ సినిమాకు నాన్ థియేట్రికల్ బిజినెస్ ఆశించిన స్థాయిలో జరగలేదని నెట్టింట రూమర్స్ వినిపిస్తున్నాయి. ఓటీటీ డీల్‌తో పాటు ఓవర్సీస్‌లో అడ్వాన్స్ బుకింగ్స్ అంచనాలు అందుకోలేకపోయిందని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఈ రూమర్స్‌పై ది రాజాసాబ్ నిర్మాత టీజీ విశ్వప్రసాద్ స్పందించారు. తాజాగా ఆయన చేసిన ట్వీట్ వైరల్‌గా మారింది మా అతిపెద్ద సినిమా అయిన ది రాజాసాబ్ అంతర్గత లెక్కల గురించి బయటికి చెప్పలేమని నిర్మాత వెల్లడించారు. మా సినిమాకు థియేటర్లలో రిలీజ్ తర్వాత వచ్చే లెక్కలను అఫీషియల్‌గా ప్రకటిస్తామని తెలిపారు. సినిమా రంగం అనేది దశాబ్దాలుగా మారుతూ ఉంటుందన్నారు. ఈ రోజుల్లో నాన్-థియేట్రికల్ మార్కెట్‌లో సాధారణంగా సర్దుబాట్లు జరుగుతుంటాయని అన్నారు. థియేటర్లలో మాత్రమే అసలైన నంబర్స్ వస్తాయని వెల్లడించారు. అయినప్పటికీ కూడా మా సినిమా ఈ రోజు అత్యధిక నాన్-థియేట్రికల్ విలువను సాధించిందని విశ్వప్రసాద్ ట్వీట్‌లో రాసుకొచ్చారు. ది రాజాసాబ్‌కు పోటీకలు అనవసరమని రూమర్స్‌ను కొట్టిపారేశారు నిర్మాత. కాగా.. ఈ చిత్రం జనవరి 9న థియేటర్లలో సందడి చేయనుంది.



# 'విధి నిన్ను ఇక్కడికి రప్పించింది'.. ఆసక్తిగా శంబాల ట్రైలర్



ఆది సాయి కుమార్ హీరోగా వస్తోన్న లేటెస్ట్ హారర్ థ్రిల్లర్ మూవీ 'శంబాల'. ఈ సినిమాకు యగంధర్ ముని దర్శకత్వం వహించారు. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై మహీధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజులు నిర్మించారు. ఇప్పటికే రిలీజైన సాంగ్స్‌కు ఆడియన్స్‌ను అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. రిలీజ్ తేదీ దగ్గర పడడంతో మూవీ ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్నారు మేకర్స్. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. 'పంచభూతాల్ని శాసిస్తుందంటే ఇది సాధారణమైంది కాదు'.. అనే డైలాగ్‌తో ట్రైలర్ ప్రారంభమైంది. ట్రైలర్ చూస్తుంటే ఓ గ్రామంలో జరిగిన మిస్టరీ సంఘటనలతో తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో అర్చన అయ్యర్, స్వసిక, మధునాదన్, రవివర్మ, మీసాల లక్ష్మణ్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా క్రిస్మస్ కానుకగా థియేటర్లలో సందడి చేయనుంది. ఈ చిత్రానికి శ్రీచరణ్ పాకాల సంగీతమందించారు.

# రోషన్ ఛాంపియన్ టీంకు సమంత సపోర్ట్

టాలీవుడ్ యాక్టర్ రోషన్ మేక లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం ఛాంపియన్. ప్రదీప్ అద్వైత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని స్వప్న సినిమాస్, జీ స్టూడియోస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ కాన్సెప్ట్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమాను డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన గిర గిర గింగిరాగిరే సాంగ్ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతోంది. తాజాగా మరో సాంగ్ అప్‌డేట్ అందించారు మేకర్స్. ఈ మూవీ నుంచి ఐయామ్ ఏ చాంపియన్ లిరికల్ వీడియో సాంగ్‌ను సాయంత్రం 5 గంటలకు స్టార్ హీరోయిన్ సమంత లాంచ్ చేయనుంది. ఇప్పటికే విడుదల చేసిన టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీ స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రానుందని.. రోషన్ ఇందులో ఫుట్‌బాల్ ఆటగాడిగా కనిపించబోతున్నాడని హింట్ ఇచ్చేశారు మేకర్స్. ఈ సినిమాలో మలయాళ యంగ్ బ్యూటీ అనస్వర రాజన్ హీరోయిన్‌గానటిస్తుంది.






# అల్లు అర్జున్ తెలుగు సినిమా హీరో అని తెలియదు..

## ఛాంపియన్ భామ స్టన్నింగ్ కామెంట్స్

టాలీవుడ్ యంగ్ హీరో రోషన్ కనకాల లేటెస్ట్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'ఛాంపియన్' డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలో రోషన్ సరసన మలయాళ బ్యూటీ అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటిస్తుండగా ఆమెకు ఇదే తొలి తెలుగు సినిమా కావడం విశేషం. ఇప్పటికే ట్రైలర్, టీజర్ మంచి రెస్పాన్స్ తెచ్చుకోగా, తాజాగా అనస్వర చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన అనస్వర రాజన్%ా% తాను చూసిన తొలి తెలుగు సినిమా బాలకృష్ణ నటించిన 'శ్రీరామరాజ్యం' అని చెప్పింది. అయితే ఆ సినిమా తెలుగులో తెరకెక్కిందన్న విషయం అప్పట్లో తనకు తెలియదని వెల్లడించింది. "మా నానమ్మ ఆ సినిమా చూస్తుండగా నేను చూశాను. కానీ అది తెలుగు సినిమా అని అప్పట్లో నాకు అర్థం కాలేదు" అని అనస్వర చెప్పింది. చిన్నప్పట్లో మలయాళంలో డబ్ అయిన అల్లు అర్జున్ సినిమాలు ఎక్కువగా చూసేదాన్నని, ఆ సమయంలో అల్లు అర్జున్ తెలుగు హీరో అని తనకు తెలియదని తెలిపింది. "అయన్ను మలయాళ హీరోనే అనుకున్నాను. ఆ తర్వాత గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ 'మగధీర' సినిమా చూసినప్పుడే తెలుగు సినిమాలు, నటుల గురించి స్పష్టంగా తెలిసింది" అంటూ ఆమె చెప్పుకొచ్చింది. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొందరు నెటిజన్లు సరదాగా స్పందిస్తుండగా మరికొందరు మాత్రం అనస్వర నిజాయితీగా తన అనుభవాన్ని చెప్పిందని కామెంట్స్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే, 'ఛాంపియన్' సినిమాతో అనస్వర రాజన్ తెలుగులోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తోంది. ఈ చిత్రంలో ఆమె 'చంద్రకళ' పాత్రలో కనిపించనుంది. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఈ సినిమాను జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ కలిసి నిర్మించాయి. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చేతుల మీదుగా ఇటీవల ట్రైలర్ విడుదల కావడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. డిసెంబర్ 25న విడుదల కానున్న ఈ సినిమాతో రోషన్, అనస్వర ఇద్దరికీ మంచి బ్రేక్ వస్తుందేమో చూడాలి.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,